ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ.	రూ.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121369

★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ రాంతీయ వినోదం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 • వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 173 | విజయవాడ, డిసెంబరు 25, 1970 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

మధ్యంతరం ఎన్నికల ఊహాగానాల మధ్య

న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరాగాంధీ ఉన్నతస్థాయి చర్చలు

శ్రీనగర్‌నుంచి తిరిగి రాగానే కేంద్ర మంత్రివర్గ రాజకీయ ఉపసంఘ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు శ్రీనగర్‌నుంచి ఇక్కడకు రావడంతోనే కేంద్ర మంత్రివర్గ రాజకీయ ఉపసంఘం సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

ఉన్నత స్థాయిలో నేడు జరిగిన ఇష్టాగోష్ఠి సంప్రతింపులలో ప్రస్తావనకు వచ్చిన అంశాలను గురించి వెంటనే తెలియలేదు

శ్రీమతి ఇందిరా గాంధి శ్రీనగర్ నుంచి ఇక్కడికు రావడంతోని రాజకీయ వ్యవహారం ఊపందుకుంటం సమావేశాన్ని ఏర్పాటు చేశాడు.

నేటి సాయంత్రం అధికార కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశం కావున్నది. ఈ సమావేశానికి కొన్ని గంటలముందు కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశం జరిగింది.

సహచరులను సంప్రతించి, మధ్యంతర ఎన్నికలపై నిర్ణయం గైకొనగలనని ఇన్ని సార్లు అమ్మాయి ప్రకటించారు.

యు. ఎన్. ఐ. వార్తా సంస్థ ఇలా తెలియజేస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం రాజకీయ ఉపసంఘం సమావేశంలో రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన సాధారణాంశాలు గురించి చర్చించారు

ఉపసంఘ సమావేశంలో అధికారులు కూడా పాల్గొన్నారు. అయితే కొద్దిసేపు చర్చ జరుగుతూ అధికారులు లేకుండా ఇష్టాగోష్ఠి సంప్రతింపులలో ప్రస్తావనకు వచ్చిన అంశాలను గురించి వెంటనే తెలియలేదు

మధ్యంతర ఎన్నికల విషయం ప్రస్తావనకు రాలేదు.

శ్రీమతి గాంధి తిరిగి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 — మూడు రోజులపాటు జమ్మూ-కాశ్మీరులో పర్యటించిన అనంతరం ప్రధాని శ్రీమతి గాంధి నేటి మధ్యాహ్నం ఇక్కడికు తిరిగి వచ్చారు.

రష్యాచే భూగర్భంలో అణ్వస్త్ర పాటవపరీక్ష

ఉప్సాలా(స్వీడెన్) డిసెంబర్ 24 — కాస్పియన్ సముద్రానికి సమీపంలో రష్యా భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది.

ఈ ప్రయోగం విన్న జరింది. ఇంత పెద్ద అణ్వస్త్రం మున్నెన్నడు భూగర్భంలో ప్రేల్చలేదని అంటున్నారు.

దక్షిణాఫ్రికా నదిలో బస్సు బోల్తా : 50 మంది గల్లంతు

టాంజానీస్, డిసెంబర్ 24 — యాభై మంది ఆఫ్రికనులతో వయనిస్తున్న ఒక బస్సు కాలు వేసి దాటుతూ వుండగా ప్రమాదవశాత్తు నదిలో బోల్తా పడినట్టు. బస్సులో వున్న 50 మంది గల్లంతు అయినట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు అయిదు మృతదేహాలను వెలికి తీసినట్టు తెలుస్తున్నది.

చాంద్‌పూర్‌లో బందిపోటు దొంగలచే నలుగురు వ్యక్తుల దారుణ హత్య

బుల్లంపేర్, డిసెంబర్ 24 — బుల్లంపేర్‌కు రెండుమైళ్ళ దూరంలోవున్న చాంద్‌పూర్ గ్రామంలో బుధవారంలోని నలుగురు సభ్యులను బందిపోటు దొంగలు హత్య చేశారు. వ్రస్తుతం ఒకే ఒక సభ్యుడు మిగిలాడు.

రాత్రి సమయంలో ఈ దొంగలు ఒక న్యాయవాది ఇంటిపై దాడిచేసి అతనిని అతని తండ్రిని, తల్లిని, సోదరుని, భార్యని హత్యచేశారు. అతని భార్య తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేర్చబడింది.

ఇటీవలి విజయవాడ వస్తువులు, ఒక తుపాకీలో వారు పారిపోయారు

పిఠాపురంలో రెండు వర్గాల మధ్య రాళ్ళు విసరుకు సంఘటనలో అతుగుడు గాయపడ్డట్టు కన్నూర్ వార్త.

లోకం తీరు

"నా పుస్తకంలో అశ్లీలం లేదంటే నమ్మవేం? అర్టిస్టు, పబ్లిషరు కలిసి ఆ ముఖ చిత్రం తగిలించారు — అది లేకపోతే పుస్తకం అమ్మదని."

విదేశాల సహకారంతో 49 పారిశ్రామిక పథకాలు

అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 — విదేశ సహకారంతో 49 పారిశ్రామిక పథకాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. వాటిలో నాల్గింటి విషయంలో ఆర్థిక సహకారానికి కూడా ఆమోదించడం జరిగింది.

కడచిన జూలై-సెప్టెంబర్ మధ్య కాలంలో ఈ పథకాలను ఆమోదించారు.

49 పారిశ్రామిక పథకాలలో ఎనిమిది విదేశ సహకారంతో అమలుజరుపుతారు.

ఎక్కువ జర్మనీ సహకారంతో తొమ్మిది, అమెరికన్ సహకారంతో ఏడు అమలు జరుపుతారు.

గడియారాలు, ట్రాక్టర్లు మున్నగువాటిని ఉత్పత్తి చేస్తారు.

చలిగాడ్పుకు 8 మంది మృతి

రాజకోట్, డిసెంబర్ 24 — సౌరాష్ట్ర రాష్ట్ర ప్రాంతంలో గత వారం రోజులుగా విస్తున్న చలిగాడ్పులకు ఎనిమిది మంది చనిపోయారు.

బెంగుళూరు మెయిల్ బోగీలకు నిప్పు

సరిహద్దు ఆందోళనకారులచర్య

హుబ్లి, డిసెంబరు 24 — మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం పరాకాష్ఠగా ఆందోళనకారులు కొందరు నిన్న ఉదయం హుబ్లీకి ఆకసమీప పట్టణ బెంగుళూరు మెయిల్‌కు చెందిన రెండు బోగీలకు నిప్పు అంటించారు.

హుబ్లీ రైల్వే పోలీసు అధికారులు బెంగుళూరు మూవరింకెందేటికి హుబ్లీ వర్తమానంపై, బంగారాలు తగలబడుతుని కోరారు.

హుబ్లీ-బెళగాం మధ్య ఒక రైల్వే వంతెనను కూడా వీరు నిప్పుపెట్టినట్టు తెలుస్తున్నది.

మైసూర్‌లో హర్తాళ్

సరిహద్దు వివాదంపై కేంద్రం వైఖరికి నిరసనగా

మైసూర్, డిసెంబర్ 24 — మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై కేంద్రం వైఖరికి నిరసనగా నేడిక్కడి కాంతి యుతంగా హర్తాళ్ జరిగింది.

వాణిజ్య కార్యాలయాలు, దుకాణాలు మూసివేశారు.

హోటళ్ యాజమాన్యం సదుపాయాలకోసం వచ్చే పర్యాటకులతో మరొక ప్రయాణికుల నొకను కొనగోడు చేస్తారని మ్యూతల్లి వార్త.

నేరస్తులకు క్షమాభిక్ష

బీహార్ మంత్రివర్గం నిర్ణయం

పాట్నా, డిసెంబర్ 24 — బుధ్ధి తో మసలుకోలేనన్న హామీతో 100 మంది ప్రకారం జైలులో వుండవలసిన దుండగులు, అమాయకులను వేధింపజేయడానికు వారిపైన గల కేసులను వుపసంహరించవలసిందిగాను, ఎడాదికిపైగా జైలులో వున్నవారిని కూడా విడుదల చేయవలసిందిగా ముఖ్యమంత్రి అధికారులకు ఉత్తరువులు ఇవ్వాలని బీహార్ మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.



1970 డిసెంబర్ 25 శుక్రవారం
శ్రీ సాధారణనామసంవత్సర మార్గశిర శు॥ ద్వాదశి
శ్వాతి: రా॥ 8-15 విశాఖ రా॥ 7-08
కర్కటం: రా॥ 11-07 నుంచి 12-48 వరకు

1970 డిసెంబర్ 26 శనివారం
శ్రీ సాధారణనామ సంవత్సర మార్గశిర శు॥ త్రయోదశి
క్రమోదశి: రా॥ 7-3 అమావాస్య: రా॥ 7-02
కర్కటం: రా॥ 1-28 నుంచి 3-01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

హానికర ధోరణి

ఇరవై మూడేళ్ళ క్రిందట దేశ విభజనకు దారితీసిన జాతిద్వయ సిద్ధాంతం తిరిగి తలయెత్తుతున్నదా? గత వారాంతంలో న్యూఢిల్లీలో జరిగిన ముస్లిం రాజకీయ సదస్సును బట్టి ఇంతే అనుకోవలసి వస్తున్నది. దానిలో జరిగిన ప్రసంగాలనుబట్టి, నిర్ణయాలనుబట్టి ఇట్టి ఆందోళన కలుగుతున్నది

న్యూఢిల్లీ సదస్సు తన విజయస్వరూపాన్ని — తనది కేవలం మత రాజకీయ తత్వమన్న విషయాన్ని — కప్పిపుచ్చుకొనడానికి పెద్దగా ప్రయత్నం చేయలేదు కూడా. దానికి అధ్యక్షత వహించిన శ్రీ ఫక్రుద్దీన్ త్యాబ్జీ దేశ సమైక్యానికి, అభివృద్ధికి, సెక్యులరిజం పరిరక్షణకు కృషి చేయాలని ఒకవంక చెబుతూనే, మరొకవంక ముస్లిం మతతత్వాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేశారు.

ఇండియాలో ఇరవై యేళ్ళుగా ముస్లిములను నిర్లక్ష్యం చేయడం, అవమానించడం, కాలరాచివేయడం జరిగిందట ఆత్మగౌరవంగల ఏ మతవర్గం దీన్ని సహించజాలదట. నాన్ ముస్లిమ్ పార్టీలలో ముస్లిముల గోడును పట్టించుకునే ముస్లిమ్ నాయకు లెవ్వరు మిగల లేదట. అందుచేత ప్రత్యేకించి ముస్లిమ్ వాణిని వినిపించగల ఒక పార్టీ ఈనాడు అవసరమట. ఈ విధంగా శ్రీ త్యాబ్జీ ప్రసంగం సాగింది. దేశ విభజనకు ముందు ముస్లింలీగ్ సరిగా ఇదే ధోరణిలో విషప్రచారం చేయడం భారతీయులు ఇప్పటికీ మరచిపోలేదు.

న్యూఢిల్లీ సదస్సు మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలతోనే సరిపెట్టలేదు. కొన్ని తీర్మానాలను కూడా చేసింది. దేశంలోని వివిధ ముస్లిమ్ సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ఒక సంప్రతింపుల సంఘం ఏర్పడుతుందట. దాని తర్వాత అఖిల భారత స్థాయిలో ముస్లిముల యోగక్షేమాల పరిరక్షణకు ఒక సంస్థను ఏర్పరుస్తారట. ఇంతే కాక, ముస్లిములకు రాష్ట్ర శాసనసభలలోను, పార్లమెంటులోను వారి సంఖ్యనుబట్టి ప్రాతినిధ్యం కల్పించాలని సదస్సు కోరింది. ఇది ఒకనాటి ప్రత్యేక నియోజకవర్గాలను పునరుద్ధరించ దానికి ప్రయత్నమే తప్ప వేరొకటి కానేరదు. ఉద్యోగాలలోను, సైన్యంలోను ముస్లిములకు స్థానాలను ప్రత్యేకించాలని సదస్సు చేసిన తీర్మానం కూడా ఇట్టిదే.

ముస్లిమ్ "పర్సనల్ లా"ను సవరించే ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని సదస్సు మరొక తీర్మానం చేసింది. మొత్తం భారత జాతికి ఒకే సివిల్ కోడ్ వుండాలని ముస్లిములలో అభ్యుదయ కాముకులైనవారితో సహా భారతీయులు ఆలోచనలు చేస్తుండగా, కొన్ని ముస్లిం దేశాలలో కూడా అభ్యుదయకరమైన సంస్కరణలు జరుగుతుండగా, ఇటి తీర్మానాన్ని చేయడం ఎంతైనా శోచనీయం ముస్లిములు భారత జాతీయతలో విలీనం కాకుండా ఒక ప్రత్యేక వర్గంగా, వెనుకబడిన వర్గంగా మిగల్చడానికి, వారిలో వేర్పాటు ధోరణులు ప్రబలడానికి ఇది తోడ్పడుతుంది తప్ప. దీనివల్ల ముస్లిములకైనా ఒనగూడగల ప్రయోజనం లేదు

కులాలకు, మతాలకు, భాషలకు అతీతమైన భారత జాతీయతను నిర్మించుకొనడం ఈనాడు మన ప్రథమ కర్తవ్యం. ఈ లక్ష్యానికి ఇటి సదస్సులు, తీర్మానాలు, మతతత్వ రాజకీయ పక్షాల స్థానం గొడ్డలిపెట్టువంటిది. సకాలంలో వీటిని గోటితో మీటివేయకపోతే గొడ్డలి అవసరం కావడానికి ఎంతోకాలం పట్టదు.

ఒక ఏడాదిగా కనిపిస్తున్న ఇట్టి అవాంఛనీయ ధోరణులకు పరోక్షంగానైనా శ్రీమతి ఇందిరా గాంధి విధానాలనుంచి ప్రోత్సాహం లభించడంలో సందేహం లేదు. కేరళలో లీగ్‌తో పొత్తు పెట్టుకొనడం, మత కలహాలు ఎప్పుడు ఎక్కడ జరిగినా అధికసంఖ్యాక మతస్థుల బాధ్యత అని ఆరోపించడం వంటి పర్యాయ పరిణామంగానే ఇట్టి ధోరణులు ప్రబలుతున్నాయి. ఇందువల్ల ఆమె పార్టీకి తాత్కాలికంగా ఎట్టి ప్రయోజనాలు సిద్ధించినా, దీర్ఘకాలిక దృష్టితో చూస్తే దేశానికి ఘోరాపకారం జరగక తప్పదు.

సత్వరమే సోమశిల ప్రాజెక్టు నిర్మాణం

రైతు బృందానికి ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబరు 24 — నెల్లూరు జిల్లాకు చెందిన అయిదు వందల మంది రైతులు నిన్న ఇక్కడికి వచ్చి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని తమ జిల్లాలో ఎక్కువ ప్రాంతానికి నీళ్ళివ్వని పెన్నానదిపై సోమశిల ప్రాజెక్టును సత్వరమే నిర్మించాలని కోరారు.

ముఖ్యమైన ప్రాజెక్టులలో సోమశిల ఒకటని, దీనివల్ల దాదాపు ఎనభై వేల ఎకరాలకు నీళ్ళివ్వవచ్చునని, ఇప్పటికే దీనికి సంబంధించి 3 కోట్ల రూపాయలు ఖర్చు అయినదని, ఇప్పటికే 3 వేల ఎకరాలకు నీళ్ళివ్వగలిగామని, ఇప్పుడు ఆ పనులు ఆగిపోయాయని, ఇప్పుడు ఆ పనులు పునరారంభిస్తామని, ఇప్పటికే ఆ పనులు ఆగిపోవడం వల్ల కొంత నష్టం జరిగిందని, ఇప్పుడు ఆ పనులు పునరారంభిస్తే ఆ నష్టం కూడా తగ్గుతుందని, ఈ పనులు పునరారంభించి సత్వరమే పూర్తిచేయగలమని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.

బెంగుళూరు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు

వివిధ ప్రముఖుల వ్యాఖ్యలు

బెంగుళూరు, డిసెంబరు 24 — బెంగుళూరు కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలలో కొత్త కాంగ్రెసుకు ప్రధానమైన విజయం రాగా, పాత కాంగ్రెసు వారికి, రాజకీయ పరిశీలకులకు దిగ్భ్రాంతి కలిగించింది.

పాత కాంగ్రెసుకు చెందిన మాజీ కౌన్సిలర్లు దాదాపుగా అందరు ఈ ఎన్నికలలో ఓడిపోయారు. ఇటీవల రాష్ట్ర శాసనసభకు జరిగిన మూడు ఉపఎన్నికలలో కొత్తకాంగ్రెసే విజయం సాధించింది.

ఈ ఎన్నికలవల్ల మధ్యతరగతి ఓటర్ల సంఘాలైన అపహాసం ప్రదర్శింపగా, కార్మిక ప్రాంతాలు విపరీతమైన శ్రద్ధను కనపరిచాయి.

పోటీచేసిన 364 మంది అభ్యర్థులలో 199 మందికి డిపాజిట్లు పోయాయి. పాత కాంగ్రెసుకు చెందిన 27 మంది కొత్త కాంగ్రెసువారు 9 మంది 100 మంది స్వతంత్రులకు డిపాజిట్లు గల్లంతయ్యాయి.

పాత, కొత్త కాంగ్రెసు పార్టీలు ఈ ఎన్నికలని మహాముఖి పోరాటం జరిపాయి. ఇతర పార్టీలకు చెందిన నాయకులు వందలాది మీటింగులలో పాల్గొన్నారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగానే జరిగాయి.

మైసూరు రాష్ట్ర కొత్త కాంగ్రెసు పార్టీ కన్వీనర్ శ్రీ దేవరాజ్ ఉర్స్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కొత్త కాంగ్రెసు విజయం రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై తిరుగులేని ప్రభావాన్ని కలుగజేస్తుందని అన్నారు. ఈ ఎన్నికలలో స్వాతంత్ర్యవర్గాలు అధికారాన్ని, ధనాన్ని వినియోగించారని, అయినప్పటికీ ప్రజలు విజయం వారిదేనని అయన చెప్పారు.

ఈ ఎన్నికలు మైసూరు రాష్ట్ర ప్రజలకు శ్రీమతి ఇందిర నాయకత్వంపట్ల గల గౌరవాన్ని విశ్వాసాన్ని ప్రదర్శించాయని శ్రీ ఎం. వి. కృష్ణప్ప అన్నారు

ఇరాన్ ప్రభుత్వ పతనానికి ఇరాక్ కుట్ర

టెహరాన్ వర్గాల ప్రకటన

టెహరాన్, డిసెంబర్ 24 — ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి నాయకులను హత్యచేయడానికి ఇరాక్ ప్రభుత్వం కుట్రను పన్నినట్టు చేసినట్టు ఇరాన్ భద్రతా దళాల అధికారులు తెలియజేశారు.

కుట్ర విఫలమైనదని కుట్రను అరికట్టిన ఇరాన్ మాజీ పార్టీ నాయకుడు ఇరాన్ తై మూర్ బఖ్తియార్‌ను కాల్చివేసినట్టు కూడా ఆ అధికారులు పేర్కొన్నారు.

కరుచిన వారం కరెన్సి చలామణి

32 కోట్లు తగ్గిందట

బొంబాయి, డిసెంబర్ 24 — దేశంలో చలామణిలో వున్న నోట్ల విలువ 4030 కోట్ల 23 లక్షల రూపాయలు వుండగా ఈ నెల 18 వ తేదీతో అంతమైన వారంలో 1 కోట్ల 82 లక్షల రూపాయలు తగ్గిపోయినట్టు రిజర్వు బ్యాంకు ప్రకటన వల్ల తెలుస్తున్నది

వెయ్యి మంది చేనేత కార్మికులు కేరళ ప్రభుత్వ సెక్రటేరియట్ ముందు ప్రదర్శన జరిపినట్లు త్రివేంద్రం వార్త.

మానవత ప్రాతిపదికగా జీసస్ దివ్య సందేశం

ఇది జీసస్ జయంతి విశ్వంలో పేర్కొతగ్గ క్రిస్టమస్ పండుగ వేడుక దినాలు. దీనిని పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవ సంఘం ఎలా వున్నదో, వేద సంఘం ఎలా వున్నదో ఒక సారి పరిశీలన చేసుకోవడం మంచిది.

సత్యం, నిరాడంబరత, మానవత, సమష్టి శ్రేయస్సు, మూఢ విశ్వాసాలను పాటించకుండ ఉండడం, బానిసల ఉద్ధరణ, అరాజక సమాజ వ్యతిరేకించడమంటి సమాజం జీసస్ క్రీస్తుగా అయన బోధనలు పరిశీలిస్తే తెలుస్తాయి.

ప్రభుత్వం దమనవిధాని, అరాజకపు వ్యవహారాలను వ్యతిరేకిస్తూ జీసస్ జీవించాడు.

నాటి స్పార్టికస్ తిరుగుబాటు ఆకయాలు, జీసస్ ఉద్దేశాలు ఒకటిగానే ఉన్నాయని చెప్పవచ్చు కాని, వాటిని పాటించడంలో స్పార్టకస్ తిరుగుబాటు ఒక పద్ధతిగా హింసను నమ్మితే జీసస్ అలా కాక అహింసాయుతంగా ఉండవలసిన చెప్పినట్టు గమనం తెలుసుకోవచ్చు.

జీసస్ చనిపోయిన తరువాత ఎర్పడిన ఆదిమ క్రైస్తవ సంఘాన్ని ఒక ప్రమాదకరమైన సంఘంగా అనాటి ప్రభుత్వం అనుకున్నది.

బొంబాయిలో కొరకు గొప్ప పోరాటాలను అనాటి క్రైస్తవ సంఘం నిర్వహించింది.

అనాడు జర్నీలలో జరిపే అంతిమయాత్రలను అనడానికి నిదర్శనాలను ఎత్తుకొని ప్రదర్శనలు చేశారు. ప్రభుత్వం వీరి ఉద్యమాలకు తట్టుకోలేకపోయింది. జనసామాన్యంలోకి క్రైస్తవ మతం అలా అల్లుకుపోయింది.

కానవాలు చేసినా లాభంలేకుండా పోయింది

చివరకు మంచితో వారి గొంతులు కోయవలసిన క్రైస్తవులను రాజమతంగా ప్రకటించారు. కొన్ని మూఢ సిద్ధాంతాలను కలిపారు

పూర్వాన్యాయ హ్యూడిలకాన్ని క్రైస్తవ పూజారి వర్గం బలపరచింది.

అనాడు క్రైస్తవంగాయి మన వేదాలగల సమాజాన్ని బలపరచే క్రైస్తవ సంఘం ఏర్పడినది.

నేటి క్రైస్తవ సంఘం కూడా అవకతవకలలోనే నడుస్తున్నది.

మత తత్వాన్ని పాటించడం, పరమత సహనం, స్వార్థరహిత మొదలయినవన్ని "సెంగిరోతున్నాయి.

ఈ లోకం శాశ్వతం కాదు పరలోకం వైపు చూడమంటూ పాస్టర్లు, పాదర్లు, కాలినడుమూత్రం ఈ లోకం విషయంలో జాగ్రత్తగానే ఉంటారు.

పేద క్రైస్తవులను అచేతుల్ని చేస్తున్నారు. పోవలసిన, పరుపమతా సమాజనిర్మాణం కొరకు, మూఢ విశ్వాసాల నిర్మూలనకు మిగిలిన ప్రజలతో కలిసి పాటుపడడానికి క్రైస్తవులు ప్రయత్నిస్తారని క్రిస్మస్ రోజున శపథం తీసుకొంటారని ఆశిద్దాం.

నిన్నటవలెనే నీ పొరుగు వానిని ప్రేమించమని కదా జీసస్ చెప్పినది ఎంత మంది అలా చేయగలుగుతున్నారు? మానవతను నలుదిక్కు మరచిపోయి శత్రువు ద్వేషభావంతో తోటివారిని హింసించడానికే పూనుకొనేవారి సంఖ్య ఎక్కువకావడం లేదా?

జీసస్ ముఖ్యంగా పీతవాది. పీతవి బోధించడంలో ఆ కాలంలోనే కాదు. ఈ కాలంలో సయితం అయనవలె మరొక ప్రవక్త కనుపించడంలేదు అతిశయోక్తి కాదు

కొందరు దోరణులు పీతవి పల్లిస్తూనే అవిపీతికి పాల్పడడం లేదా? పాత చింతకాయ పచ్చడిగా ఈ దోరణులు భోజనిస్తూ, రాగాలతీస్తూ నటులుగా చెలామణీ కావడం లేదా? జీసస్ విశదమయిన శిష్యులుగా ప్రజా హృదయంలో మార్చుకు తేవడానికి అహరహం కృషిచేస్తూ ఎంతవరకు వీరు దోహదింప గలుగుతున్నారు?

నేటి క్రైస్తవ మిత్రులు జీసస్ త్యాగాన్ని మరచి అయన మహిమలను జీసస్ బోధనలను వదలి క్రాసును ఆరాధిస్తూన్నారనడం అతిశయోక్తి కాదేమో కుంటామా. తర్కి ఒక వ్యాపార కేంద్రంగా, మతం ఒక మహిమగల వస్తువుగా, ప్రదాం ప్రతకర్పిన ఒక విద్యగా పరిణమిస్తున్నదని మా ఆరోపణ దీనికి ఆధారాలు కట్టర్లకే కాక క్రియాత్మకంగా క్రైస్తవ మిత్రులు ఇవ్వగలరని మా ఆశ.

కాగా, ఎమ్మెస్సీ అనుచరులు శిష్యులు అనుకొనేవారి భావలో, అలోచన ధోరణిలో, సాంస్కృతిక అభిరుచులలో, చివరకు దుస్తులలో సయితం మార్పురావలసి వున్నది "నన్ను ముట్టకు నా మాట కాకి" అని దోరణిలో వ్యవహరించడం మానుకొని, సమాజంలోని అన్ని వర్గాలవారితో, మతాలవారితో కలిసికట్టుగా జీవించడానికి అలవాటుపడవలసివున్నది. ఎవరో అనను వేదుచేస్తున్నారని కాక, అాముగా వేదుగావుండే ధోరణిమంచి విముక్తికి కలిసివిరవలసి వున్నది.

మతం అనుసరణీయమే. మత దురహంకారం మనిషిని పిచ్చివాణిగా మారుస్తుంది. మానవతను వదలిన మతం ఎ చరిత్రలోను ఎన్నో శతాబ్దాల మనలేకపోయింది జీసస్ ముఖ్యమైన ప్రవచనం మానవత. ఒక "మంచిమాట" పరిచయం "అలీనులు" దండించమన్న సందర్భంగా జీసస్ చెప్పినది అదేమీలో ఎ ఒక్క తప్పు చేయకపోవా రెవరో వారే ముందుగా అమిపై రాయి విసరవచ్చునని. కనుక, మానవత ప్రాతిపదికగాల జీసస్ బోధనలను అవలంబించడానికి అయన విశదమైన వారిమలుగా జీవించడానికి ఇవాళ ఈ జయంతి సందర్భంగా ప్రతిన పూనవలసి వున్నది; నిష్కపటమను సంరక్షించుకోవలసి వున్నది; మౌఢ్యాన్ని విడనాడవలసి వున్నది.

క్రిస్మస్ త్యాగానికి అభివ్యాపం. మానవత పుటనరోజు; మనిషిని పైకి ప్రవృత్తులుమంచి విడిచిపెట్టి మానవుగా నిలిపిన రోజు. ఏసు పుట్టినరోజు. ఏసు క్రీస్తు అయిన రోజు క్రైస్తవ మత మనుషులపై మాద్రించివేశిన రోజు. పరధాతి తర్కితలో ఈరోజు విశదంగా ఎంత చైతన్యవంతమయినది!

ఇవాళ మతాలకు కొల్పడం కాదు చేయవలసినది, మానవతను ఉద్ధరించడం, ఎమ్మెస్సీలను స్తుతించడమే కాదు చేయవలసినది జీసస్‌ను అర్థయావం చేయడం అయన హృదయాలకు ఆవేదనను అర్థంచేసికో యత్నించడం; మనిషి మనిషిగా దూరడం నేర్చుకోవడం. ఆ మహోన్నత ప్రవచనాలను అమలుపరచ పూనడం. పారమార్థిక దిశగా కంటి ప్రక్కవారి వేదనను కోరడం.

జీసస్‌కు నా హృదయంజలి.

— శ్రీ ఆర్. ఎస్. రాయలు

కుజగహ పరిశోధనకు రష్యన్ శాస్త్రజ్ఞులసన్నాహాలు

మాస్కో, డిసెంబరు 24 — అంగారక గ్రహం ఉపరితలంపై పరిశోధనలు జరపడానికి ఒక శకటాన్ని దూరింపిస్తున్నట్టు సోవియట్ శాస్త్రజ్ఞులు విన్న దృవీకరించారు.

అయితే ఈ పరిశోధనకు సంబంధించిన కార్యక్రమాన్ని వివరించలేదు.

రహస్యంగా జరిగిన సోవియట్ విలేకరుల సమావేశంలో ఈ సంగతి విల్లడించేస్తూ శకటానికి 'లూనోఖోడ్' కన్న మరింత స్వయంగా పని చేయగల శక్తి వుంటుందన్నారు.

అంగారక గ్రహంలో పని చేసే ఈ శకటంలో ఒక కంప్యూటర్ వుంటుందని, అది శకటానికి అదేశాలు ఇస్తుందని అన్నారు.

ఈ వివరాలన్నీ శాస్త్రజ్ఞులు సెమ్మి పత్రికలద్వారా వెల్లడి చేశారు.

"సహాయం చేయవలసింది" అని "మార్స్‌బోర్డ్" విజ్ఞప్తి చేస్తేనే మనిషి జోక్యం చేసుకొంటాడట.

'అలోదింది' నిర్ణయాలు గైకొనే పరికరాలు కూడా "మార్స్ బోర్డ్"లో వుంటాయి

ఈ విశేషాలన్నీ ప్రకటించిన శాస్త్రజ్ఞులు తమ పేరు చెప్పుకోలేదు.

భూమికి అంగారక గ్రహానికి అపారమైన దూరభారంవల్ల ఈ ఏర్పాట్లు చేయవలసివచ్చిందని వారు పేర్కొన్నారు

భూమి మంచి చంద్రగ్రహానికి ఆదేశాలు చేరడానికి 1.3 సెకండ్ల కాలం పడుతుంది. కాని అంగారక గ్రహానికి 14 నిమిషాలు పడుతుంది.

శుక్రగ్రహం పైకి శకటాలను పంపించే తలంపులేదని, దానికి కారణం 500 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత. అత్యధికమైన వాతావరణ పీడన మేనని శాస్త్రజ్ఞులు వివరించారు.

విశ్వవిద్యాలయాలలో పారిశ్రామిక సహకార సంస్థలు: ఉపరాష్ట్రపతి సూచన

బాగల్‌పూర్, డిసెంబర్ 24 — దేశంలోని విద్యావంతులైన యువకులలో నిరుద్యోగం లేకుండా చేయడానికి అమెరికాలో అనుసరిస్తున్న పద్ధతిలో విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక సహకార సంస్థలను ప్రారంభించాలని ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ నేడు సిఫారసు చేశారు.

ఇక్కడి భాగల్‌పూర్ విశ్వవిద్యాలయం స్వాతంత్ర్యోత్సవంలో ప్రసంగిస్తూ అయన ఈ సిఫారసు చేశారు త్వరితగతిని అర్థికాభివృద్ధికి, విశ్వవిద్యాలయానికి ప్రయోజనం, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు మధ్య యాజమాన్యులకు, కార్మికులకు మధ్య పరస్పర సహకారం అవసరమని ఉప రాష్ట్రపతి చెప్పారు.

విద్యార్థులలో ప్రాంతీయ, భాష, మతతత్వ భావాలను పోగొట్టి జాతీయ దృక్పథాన్ని కలిగించే ప్రధాన బాధ్యత నేడు విశ్వవిద్యాలయాల మీద వుందని శ్రీ పాఠక్ చెప్పారు. ఈ సందర్భంగా అయన విశ్వవిద్యాలయాల పాత్రను గురించి కార్నెగీ న్యూమన్ చెప్పిన వివరాలను ఉదహరించారు.

తమ హక్కుల కోసం ఆందోళనచేస్తూ, తమ కోరికలను అతిశయం చేస్తున్న ప్రజలలో ధోరణి పట్ల అయన విచారం వెలిబుచ్చారు. మనం వెనుకటి వుండిరావడానికి ప్రధాన కారణాలలో ఈ ధోరణి ఒకటిని అయన చెప్పారు.

ఎక్కువ జనాభా గలిగి, వర్తమాన ఆర్థిక విధానం కలిగిన పెద్దప్రజాస్వామిక దేశమైన మన దేశంలోని యువకులపై పెద్దభారాలు వుందని ఉపరాష్ట్రపతి చెప్పారు.

దేశంలో కాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధి పలవ పేదరికం మంచి బయటపడడానికి ప్రజలకు అవకాశం కలిగిందని, ప్రజలు ఐకమత్యంతో పనిచేసినట్టయితే ఆర్థిక సమానత్వం, స్వాతంత్ర్యం, వ్యాయం ప్రాతిపదికపై మానవ సాంఘిక వ్యవస్థ ఏర్పాటుచేసుకోవచ్చునని శ్రీ పాఠక్ చెప్పారు

ఎయిర్ లైన్స్ అల్టిమేటం

బొంబాయి పైలెట్స్‌లో వైఖరిలో మార్పులేదట

బొంబాయి, డిసెంబర్ 24 — ఇండియన్ ఎయిర్‌లైన్స్ మేనేజిమెంటు 36 గంటల అల్టిమేటం ఇచ్చినప్పటికి బొంబాయిలోని పైలెట్స్ నేడు తమ సమ్మెకు హాజరు కాలేదు

పైలెట్స్‌కు సామూహికంగా సమ్మె చేయవలసిందిగా కేంద్ర సంఘం ఇచ్చిన ఆదేశాన్ని బొంబాయి పెస్సెంజర్స్ అసోసియేషన్ తిరస్కరించినట్టు తెలుస్తున్నది.

స్టాలర్‌షిప్పులద్వారా విదేశాల ప్రభావం

తొలగింపుకు కేంద్ర హోం శాఖ పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 24 —

వివిధ సాంఘిక సేవా సంస్థల కార్యకలాపాల ద్వారా దేశంలో తమ ప్రభావాన్ని తేవడానికి విదేశాలు చేస్తున్న ప్రయత్నాలను అణచివేయడంలో ప్రభుత్వానికి సలహాలను ఇచ్చే బాధ్యతను కేంద్ర హోం మంత్రిత్వశాఖ సాంఘిక శాస్త్రాల భారతీయ పరిశోధనా మండలికి అప్పగించింది.

ఈ పరిశోధన మండలి ఇటీవలే పూనుకుంది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేటి ఉదయం ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో సాంఘిక శాస్త్రాల పరిశోధనలకుగాను విదేశాలు చేసే సహాయాన్ని స్వీకరించవలసిందిగా ఈ మండలి విహారము చేయాలనదని అన్నారు.

ఇండియాలో సాంఘిక శాస్త్ర పరిశోధనకు, విదేశాలకు పరిశోధనల నిమిత్తం వెళ్ళే భారతీయులకు సహాయంచేసే విధమైనా కూడా ఈ విహారము పరిశీలించాలని డాక్టర్ రావు చెప్పారు

భారతీయులకు గ్రాంట్లు ఇచ్చే ఏదైనా ఒక విదేశ సంస్థకు నేటి గౌరవ వారి సంస్థలో సంబంధం వున్నదేమో హోం మంత్రిత్వశాఖ నిర్ణయించగలదని విద్యా మంత్రి చెప్పారు.

ఇండియాకు పరిశోధన నిమిత్తం వచ్చే ఏ విదేశీయుడైనా నిజంగా "పేదవాడా" అవునా కాదా అన్న అంశాన్ని కూడా ఈ పరిశోధనా మండలి పరిశీలిస్తుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో "నిరోధ్ పక్షోత్సవం"

కేంద్రప్రభుత్వ కుటుంబ నియంత్రణ కమిషనర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24 — వచ్చే 26 వ తేదీనుంచి జనవరి 10 వ తేదీ వరకు నిర్వహించే "నిరోధ్ ఎక్షోత్సవం" సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల యువ దంపతులకు 60 లక్షల నిరోధ్‌లను ఉచితంగా అందజేయాలని లక్ష్యం వున్నట్టు కేంద్ర ప్రభుత్వ కుటుంబనియంత్రణ కమిషనర్ డాక్టర్ కుమారి లీలా పాఠక్ తెలియజేశారు.

ఈ ఉదయం రాష్ట్ర ఆరోగ్య కార్య మంత్రి, అదికార కుటుంబ నియంత్రణ అధికారులతో ఎన్నికయిన వత్తికా ప్రతినిధుల సమావేశంలో కుమారి లీల మాట్లాడుతూ, ఈ 15 రోజులలో తమ లక్ష్యాన్ని చేరవేర్చనట్లయితే 35 శాతం యువదంపతులచే కుటుంబ నియంత్రణ అమలుజరిపినట్టు కాగలదని తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ కుటుంబనియంత్రణ శాఖ రాష్ట్ర బ్యూరో, సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తాయి.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు మునిసిపల్ రాష్ట్రంలోని 28 వేల గ్రామాలలో పట్టణాలలో వి. పంజానం కలిగే అవకాశం ఉన్న 60 లక్షల యువ దంపతులలో 20 లక్షల దంపతులకు 60 లక్షల నిరోధ్‌లు ఉచితంగా అందజేయడం జరుగుతుంది.

"అభివృద్ధికర చర్యలు తీసుకున్నట్టయితే సమర్థిస్తాం"

బీహార్ ముఖ్యమంత్రికి కమ్యూనిస్టుల షరతు

పాట్నా, డిసెంబర్ 24 — భూస్వాముల వద్దనుంచి మిగులు భూములు స్వాధీనం చేసుకోవడం, మహాజన్ల స్వాధీనంలో వున్న భూములను ఆది వాసి ప్రజలకు తిరిగి అప్పగించడం, కార్మికుల హక్కులను కాపాడడం వంటి అభివృద్ధికర మైన చర్యలు తీసుకున్నట్టయితే తమ పార్టీ సమర్థిస్తుందని కమ్యూనిస్టుపార్టీ బీహార్ కమిటీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్‌కు హామీ ఇచ్చింది.

శాంతి, అభివృద్ధికర మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించవలసిందిగా కుంతత్వాదుల అధికారాదుల, గొత్త వర్గాల అనుకూలురని పేరుపొందిన పార్టీల మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించడానికి సంయుక్త పోరాటపార్టీ నాయకుడు శ్రీ ఠాకూర్ అంగీకరించినందుకు నిన్న రాష్ట్రకార్యవర్గ వర్గం చేసిన ఒక ప్రకటనలో తమ విధానం వ్యక్తం చేసింది.

కొత్త కాంగ్రెసు ఫ్రంట్‌లోని నాయకుల సమావేశం

పాట్నా, డిసెంబరు 24 — లోగడ అధికార కాంగ్రెసు పార్టీ నాయకత్వంవున్న ప్రభుత్వాన్ని సమర్థించిన భారతీయ క్రాంతి దళ్ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వం ఏర్పడడంవల్ల ఏర్పడిన రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షించారు మారిన పరిస్థితులలో అనుసరించవలసిన కొత్త ఎత్తుగడలను గురించి కూడా చర్చించారు

రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యల నివారణలో అనుసరించవలసిన ఉమ్మడి విధానాన్ని రూపొందించడానికి భారతీయ క్రాంతి దళ్ ప్రతినిధులతో ఒక సమన్వయ కమిటీని ఏర్పాటుచేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.

అధికార కాంగ్రెసు అభ్యర్థులుగాక కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు శ్రీ మనీలీ ముఖర్జీ, శ్రీ తంబిశేఖర్ సింగ్, ఏ. ఎన్. సి. నాయకులు శ్రీ కిషన్ కుమార్, జార్జిఫర్నాండెజ్ ప్రతినిధులు శ్రీ ఎన్. ఇ. హోరో శ్రీ రత్నకార్ నాయక్, శ్రీ మోహన్ లాల్ అనేక కోపరేటివ్ ప్రతినిధి శ్రీ జగదేవ్ ప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొన్నారు

నాయకుల చర్చల సమావేశం ఇవాళ అర్ధరాత్రి వరకు జరుగుతుంది.

ఇటాలియన్ నౌక మునిగి 20 మంది నిర్బంధించినట్టు రోమ్ వార్త.

ప్రస్తుత రాజ్యాంగాన్ని సవరించే సమస్య

కాంగ్రెసు ఫోరమ్ సారధ్య సంఘంచే పరిశీలన

లక్నో, డిసెంబరు 24 — నిరుద్యోగం, సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ప్రజీవర్గాల రద్దు, దేశాన్నిఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలు వంటి తీవ్ర సమస్యలను పరిష్కరించడానికి ప్రస్తుత రాజ్యాంగాన్ని సవరించే సమస్యను గురించి అఖిలభారత కాంగ్రెసు ఫోరం ప్రత్యేక సమావేశపు సారధ్య సంఘం నిన్న ఇక్కడ పరిశీలించింది.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది ప్రతినిధులు 50 మంది పరిశీలకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

నేటి పరిస్థితులు అవసరాల దృష్ట్యా రాజ్యాంగాన్ని సవరించాల్సి అభిప్రాయం ఆ సమావేశంలో వ్యక్తమైంది.

సారధ్య సంఘం సమావేశ నివేదిక ప్రతిపాదిక లను మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా వివరిస్తూ, "దేశంలో పరిస్థితి ప్రమాదకరంగావుందని మితవాద అతి వృద్ధ విరోధకులు బలం పుంజుకొంటున్నారని. దేశంలోని అభివృద్ధి శక్తులతో పోరాటం కావాలని" అయన చెప్పారు.

మొత్తం సాంఘిక వ్యవస్థ మార్పు చెందనిదే దేశాభివృద్ధిని అరికట్టలేమని అయన చెప్పారు

కేంద్ర పేట మంత్రి శ్రీ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ, "సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఒకరి అభిప్రాయం ప్రకారం ప్రాథమిక హక్కులను మనం బలపరిచేటట్లు కాంగ్రెసు చేసిన తరువాత కూడా కార్యక్రమాల అమలుకు పార్టీలు కొన్ని అభివృద్ధి విరోధక శక్తులు విఘ్నాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. వాటి మితవాది అతి వృద్ధి విరోధకుల పేరిటం వి అయన చెప్పారు.

దేశంలో ప్రమాదకర శక్తుల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దేశంలోని మానవత శక్తులు మార్పు తీసుకురావడానికి ఏకీకృతం కావాలని శ్రీ రెడ్డి చెప్పారు.

పార్టీ మెంబర్ పద్మరాజు, ఫోరమ్ కార్యవర్గ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, దొంగలాగ మహోన్నత తీర్మానించినప్పటిక

కొత్త కాంగ్రెసు సభ్యులకు వీరేంద్ర పాటిల్ సవాలు

మహజన్ నివేదిక అమలుపై ప్రధాని నుంచి హామీ పొందితే రాజీనామా చేస్తానని వివరణ

బెంగుళూరు, డిసెంబర్ 24—

మహారాష్ట్ర, కేరళలతో సరిహద్దు వివాదంపై మహజన్ కమిషన్ నివేదికను అమలు జరపడానికి, అధికార కాంగ్రెస్ సభ్యులు ప్రధాని నుంచి లిఖితపూర్వకమైన హామీ తీసుకరాగలిగితే తాను పదవికి రాజీనామా చేయగలనని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ స్పష్టంచేశారు.

మహాజన కమీషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించడం నల ఏర్పడిన పరిస్థితి పై అసెంబ్లీలో చర్చను ప్రారంభిస్తూ రెండు గంటలపేపు జరిపిన ప్రసంగంలోనే శ్రీ పాటిల్ ఈవివరాలు చేశారు.

సరిహద్దు సమస్యపై న్యాయసాధనకు మంత్రివర్గం రాజీనామా చేయాలన్న సి. ఎస్. పి. కమ్యూనిస్టు సభ్యుల సూచనను ముఖ్యమంత్రి తిరస్కరించారు. ఈ దశలో రాజీనామా చేయడమంటే బాధ్యతనుంచి తప్పించుకోవడమే అవుతుందని దానివల్ల ప్రయోజనం వుండబోదని ఆయన అన్నాడు.

కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో ఒకేపార్టీ వున్నప్పుడు ఇటువంటి రాజీనామాలవల్ల ప్రయోజనం లేదని, పైగా రాష్ట్రానికి "అన్యాయం" చేయదలచుకున్న కేంద్రప్రభుత్వాన్ని పటిష్టం చేయడమే కాగలదని ఆయన చెప్పాడు.

ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు అధికార కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్న రాష్ట్రాలలో రాజీనామా అభ్యర్థనలు రావడం లేదని ఆయన అన్నారు

పదవికి అంటి పెట్టుకోవాలన్న ఆసక్తి తనకు లేదని, మంత్రివర్గం కానీ సహచర సభ్యులు రాజీనామా చేయడంవల్ల అసెంబ్లీ రద్దు కావడం, రాష్ట్రపరిపాలన ఎస్సారడం జరుగుతుందని, దానివల్ల ప్రయోజనమేమిటి అని ఆయన ప్రశ్నించారు.

కర్ణాటక ప్రయోజనాల రక్షణకు రాజీనామాకు అయినా సిద్ధమేనని లోగడ ప్రకటన చేశానని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిద్దవీరప్ప గుర్తు చేయగా మహాజన్ ఏవేదికను అమలుజరిపేటు ప్రధాని నుంచి అధికార కాంగ్రెస్ సభ్యులు లిఖిత పూర్వక హామీ తీసుకరాగలిగితే తాను రాజీనామా చేస్తానని ఆయన అన్నారు.

మీరు ముందు రాజీనామా చేయండి. మేము కృషి చేస్తాం" శ్రీ దేవరాజ్ అర్స్ అన్నారు.

తమ పార్టీనుంచే మరొక వాయకుడు ముఖ్యమంత్రిగా ఎన్నికై రావడానికి శ్రీపాటిల్ రాజీనామా చేయాలని శ్రీ సిద్దవీరప్ప సూచించారు.

వేడు ప్రారంభమైన చర్చలో పలుపార్టీ ఉభయ కాంగ్రెసేతర సభ్యుల మధ్య మహారాష్ట్ర ఏకీకరణ సమితి కన్నడ సభ్యుల మధ్య ఘర్షణలు జరిగాయి.

మహాజన్ కమిషన్ నివేదిక అమలుకు కోరుతూ కొందరు. ని వేదికను పార్లమెంటుకు సమర్పించడంపట్ల హర్షం తెలుపుతూ కొందరు తీర్మానాలు ప్రతిపాదించారు.

తాజా వార్త

మధ్యంతరం ఎన్నికలు

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ డిసెంబరు 24—

మధ్యంతర ఎన్నికల విషయంలో అధికార కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని వాయిదా వేసింది.

హైదరాబాద్ లో నడి రోడ్డుపై పట్టపగలు దోపిడీ

రిక్షాలో వెడుతున్న వ్యక్తిపై కారంచల్లి నగదు లూటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 24— కోయంబత్తూరు జిల్లా తిరుపూరుకు చెందిన గోవిందాచారి అనే 22 సంవత్సరాల యువకుడు నేటి మధ్యాహ్నం ముసుగుపట్టిన సూపర్ బజార్ క్యాషియర్ శ్రీ రేవన్ కార్ పై కారంచల్లి అయన వద్దగల 14835 రూపాయల నగదు, 7639 65 రూపాయల క్రాస్ చెక్కు వున్న వందిని లాక్కొనిపోయిన ఉదంతం ప్రజలలో అలజడి కలిగించింది.

పోలీసులు మోటారు శకటంలో తరిమి ఆరిని, ఆతని సహకరుడు రామదాసు పట్టుకొని కస్టడీలో వుంచారు.

క్యాషియర్ నగదుతో రిక్షాలో హైదరాబాద్ స్టేట్ బ్యాంకు నుంచి సికిందరాబాద్ బ్రాంచికి వెడుతుండగా సెయింట్ జాన్స్ హైస్కూల్ వద్ద ముద్దాయి ఆకస్మికంగా వెళ్ళి అయనపై కారం చల్లాడు.

క్యాషియర్ పెద్దగా కేకలు వేయడంతో వార్డన్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎం. గురుస్వామి కార్యాలయంలో ఒక సమావేశానికి హాజరైన పోలీసులు ఈ కేకలు విన్నారు.

ఆ సమావేశంలో వున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వీరభద్రరావు, శ్రీ రామ మల్లారెడ్డి, శ్రీ పి. సత్యనారాయణ సమావేశం నుంచి బయటకు వచ్చి రెండు శకటాలతో ముద్దాయి వెంటాడారు ఆ ముద్దాయి అప్పటికే టాక్సీ ఎక్కాడు. ఈ టాక్సీని అతని మిత్రుడు మూసారంబాగ్ లో ఒక దుకాణదారు అయిన రామదాస ఎర్పాటుచేశాడు. రామదాస్ కూడా ఆ టాక్సీలో వున్నాడు.

ఆ టాక్సీని పోలీసు ఉద్యోగులు వై. ఎం సి. ఎ. క్రాసిరోడు వద్ద మొట్టడించారు. వీరిద్దరిని పట్టుకొని కస్టడీలోకి తీసుకొన్నారు.

హైదరాబాద్ లో అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24— ఇటీవల కాలంలో అంతనగరాలలో కొన్ని దుకాణాలలో దొంగతనాలు చేసిన షేఖ్ రాజ్ అనే అంతర్రాష్ట్ర దొంగను, నిన్న నగర పోలీసు శాఖ పోలీసులు అరెస్టు చేశారు.

బెంగుళూరుకు చెందిన ఇతడు గుంటూరు, బొంబాయి, అహ్మదాబాద్, తిరుపతి నగరాలలో దొంగతనాలు చేసినట్లు చెప్పుకుంటున్నాడు.

1967లో బొంబాయిని పడిపోటి, అప్పటినుంచి హైదరాబాద్ ను కేంద్రంగా మార్చుకొన్నట్లు పోలీసు అధికారులకు అతడు తెలియ చేశాడు.

ఇంతవరకు జంటనగరాలలోని 17 దుకాణాలలో దొంగతనం చేసినట్లు షేఖ్ రాజ్ ఒప్పుకున్నాడని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

దొంగతనాలు చేయడంలో అతడు కొన్ని ప్రత్యేకమైన పద్ధతులు ఏర్పరచుకొన్నట్లు తెలుస్తున్నది.

సోపలిస్టు ప్రపంచం బ్యాంకి ఏర్పాటు

సోవియెట్ వార్తా సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— బల్గేరియా, చెకోస్లావాకియా, తూర్పుజర్మనీ, హంగేరీ, మంగోలియా, పోలెండ్, సోవియెట్ యూనియన్ దేశాలతో కూడిన సోషలిస్టు ప్రపంచం బ్యాంకి ఏర్పాటుచేసినట్లు టాస్ వార్తాసంస్థ తెలియ జేసింది.

ఈ బ్యాంకి తన కార్యక్రమాలను 1971 సంవత్సరం జనవరి 1వ తేదినుంచి ప్రారంభిస్తుంది.

ఈ బ్యాంకి ఏర్పడడం వల్ల లాభస్వామ్య దేశాల సోషలిస్టు ఆర్థిక విధానం మరింత సమర్థమౌతుందని కొత్త బ్యాంకి అధ్యక్షులు శ్రీ ఎటిని వాకాబిచేవ్ మాస్కో వార్త పత్రిక ఎకనమిక్ గెజిట్"లో వ్రాసిన వ్యాసంలో తెలియ జేసినట్లు సోవియెట్ వార్తా సంస్థ పేర్కొన్నది.

బ్యాంకి పెట్టుబడిలో తమ వాటా క్రింద చెల్లించిన మొత్తంతో సంబంధం లేకుండా ప్రతి సభ్య దేశానికి బ్యాంకి కొవ్వీర్ లో ఒక ఓటుంటుంది.

ప్రతిపక్ష కాంగ్రెసు నుంచి ఇటీవల రాజీనామాచేసిన కార్యకర్తలు ఆమ్సాగర్ లో సమావేశమయి. భావికార్యక్రమాన్ని నిర్ణయిస్తారని అహమ్మదాబాద్ వార్త

త్వరలో కేంద్రంచే పొగాకు బోర్డు ఏర్పాటు

గుంటూరుజిల్లా అత్తలూరు సభలో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, డిసెంబర్ 23—

పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో పొగాకు బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు వెల్లడించారు.

ఇక్కడకు సమీపంలోని అత్తలూరు గ్రామంలో జరిగిన గొప్ప బహిరంగ సభలో నేటిరాత్రి ప్రసంగిస్తూ ఈ బోర్డువల్ల పొగాకు రైతుల సమస్యలు పరిష్కారం కాగలవని ఆయన అన్నారు.

ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతులు దెబ్బ తింటున్న మాట వాస్తవమేనని. పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించేటట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనగలదని ఆయన ఉద్ఘాటించారు.

ప్రతి ఎకరికి రేవలం ప్రభుత్వంవారే అధికారిక గ్రామాలలో పరస్పర పరిశీలనను విస్మరించి బలమత్యంతో నిర్విరామ కృషి చేసినాడే దేశం పురోభివృద్ధిని సాధించగలదని అన్నారు.

పేదప్రజల అభ్యున్నతికి ప్రధాని ఇందిర ప్రణాళికను సిద్ధపరుస్తున్నారని, ఆమెను బలపరచినవారే అన్యాయాలు, అక్రమాలు అరాజక పరిస్థితులు తొలగిపోతాయని ఆయన అన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కూడా ప్రభుత్వం శీఘ్రంగా కృషిచేస్తున్నదని కేంద్రమంత్రి అన్నారు.

గ్రామ సర్పంచ్ స్వాగతం

సభకు గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. వెంకయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. హనుమంతరావు సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు, రోడ్లు సరుకులు లేవని, లోగడ పెదకూర పాడుమంచి బయ్యవరం వరకువున్న మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా చేయాలని కోరారు. వర్షాభావంవల్ల పొగాకు, మిరప, పత్తి యాలు మొదలగు వ్యాపార పంటలు దెబ్బతినడంవల్ల రైతులు దెబ్బతిన్నారని, శిస్తు రిమిషన్ ఇస్తేంచి, పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అన్ని వసతులు స్వయంగా కల్పించుకొని కావలసిన డబ్బు చెల్లించడానికి సిద్ధపడినా హైస్కూల్ ఎర్పాటుకు అనుమతించక పోవడం ఏదారి కరమని, ఈ విషయంలో తమకు తోడ్పడవలసిందిగా ఆయన కోరారు.

గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో శ్రీ రఘురామయ్య పర్యటన ప్రారంభించారు.

ప్రతి గ్రామంలోను మన స్వాగతం చెప్పారు. ఎవరిగోలయినప్పటికీ, ప్రజలు ఏవిధంగా పథంలో పాల్గొంటున్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 24. పాయంకళాశాలలో విద్యార్థ్యాసం చేస్తున్న ప్రతిభోద్యోగులకు కళాశాల దుమముల పనియందో ఇస్తున్న నెలపాయి ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.

రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ చర్య గైకొన్నారు.

పోలెండ్ ప్రెసిడెంటుకు ఉద్వాసన

కొత్తగా సిరాంకివిజ్ నియామకం

వార్సా, డిసెంబర్ 23— పోలెండు ప్రధాని సిరాంకివిజ్, ప్రెసిడెంటు మార్షల్ స్పిదాల్స్కీకూడా తమపదవులకు రాజీనామా చేసినట్లు నేడు అధికారికంగా ప్రకటించారు.

పోలిష్ కమ్యూనిస్టు పార్టీ వాయకత్వంలో పెద్దమార్పులు జరిగాయి. ప్రధాని సిరాంకివిజ్ స్థానంలో పీటర్ జారాజివిక్‌ను నియమించినట్టు కొత్త కార్యదర్శి ఎడ్వర్డ్ గీరెక్ ప్రకటించారు.

పోలిష్ ప్రెసిడెంట్‌గా సిరాంకివిజ్‌ని నియమించినట్టు కూడా గీరెక్ ప్రకటించారు.

వచ్చే రెండేళ్ళలో ఆహారోత్పత్తుల ధరల స్తంభన

వచ్చే రెండేళ్ళలో ఆహారోత్పత్తుల ధరలను స్తంభింపజేయాలని గీరెక్ ప్రతిపాదించారు.

"బెంగాల్ పరిస్థితికి ప్రభుత్వ విధానాలు కొంతవరకు కారణం"

పారిశ్రామికవేత్త శ్రీ బిర్లా ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 23 — పశ్చిమ బెంగాల్‌లో కొంతకాలంగా ఈనాడు ఇంతగా క్షీణించడానికి విదేశీయుల శోక్యం కొంతవరకు, అస్పష్టమైన ప్రభుత్వవిధానాలు కొంతవరకు కారణమని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బి ఎమ్. బిర్లా అన్నారు.

పత్రికా విలేకరులకు ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ పశ్చిమ బెంగాల్‌లో హత్యలు, దోపిడీలు జరపడానికి విదేశాల నుంచి డబ్బు సంపాదిస్తున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఏవైనా ఆటంకాలు మాత్రమేనని, వారికి కార్మిక యూనియన్లలో సలుకుబడి లేదని శ్రీ బిర్లా పేర్కొన్నారు.

ఏదేశ సంస్థలు కొన్ని కలకత్తాలో వేరాలు చేయడానికి అయిష్టాలు వెలవరచేస్తూ వేరాలు చేసే వారికి కొందరికి వెలకు అయిదువందలవంతి మొత్తం రూపాయలవరకు డబ్బు ఇస్తున్నవని తనకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసినట్టు ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో కాంతభద్రతలను కాపాడడానికి ప్రభుత్వం తగిన కృషి చేయడం లేదని ఆయన విమర్శించారు.

కలకత్తాలో పరిస్థితి పరిగా అదుపు చేయకపోతే అది దేశమంతటా వ్యాపించి తీసుకుంటుందని ఆయన అన్నారు.

జాతీయ భూభౌతిక పరిశోధనాసంస్థ విజయాలు

తక్కువ ఖర్చుతో పరిశోధనా సాధనాలను తయారుచేసినట్టు శ్రీ హరినారాయణ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 24—

హైదరాబాద్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ స్వదేశీ పరికరాలతో ముడిసరుకులతో కొన్ని రకాల సాధనాలను తయారుచేసింది. అదే విధంగా పనిచేయగల దిగుమతి చేసుకొనబడిన పరికరాలలో మూడవ వంతు ఖర్చు మాత్రమే దీనికి అయింది.

ఈ సంస్థ దేశంలోని కొన్ని ప్రాంతాలలో భూభౌతిక పరిశోధనలు కూడా కొనసాగించింది. ఈ పరిశోధనలు కూడా విదేశీ కంపెనీలు చేసినట్లే దర్జీల కంటె చాల తక్కువ అయింది.

సంస్థను సందర్శించిన పత్రికా విలేకరుల బృందానికి డైరెక్టర్ డాక్టర్ హరినారాయణ్ సంస్థ సాధించిన ఈ విజయాలను గురించి చెప్పారు.

ఈ సంస్థ 1962 లో ఉస్మానియా యూనివర్సిటీ జియోఫిజిక్స్ డిపార్టుమెంటులో భాగంగా ఆవిర్భవించింది. అప్పట్లో దీనిలో అరుగురు శాస్త్రజ్ఞులు వుండేవారు. ఇప్పుడు ఇది సంపూర్ణ జాతీయ సంస్థ అయింది. మొత్తం 80 మంది శాస్త్రవేత్తలు ఇందులో పనిచేస్తున్నారు. కొన్ని నెలల క్రితమే దీనికి స్వంత భవనాలు నిర్మించుకొని సంస్థను అందులోనికి తరలించారు.

ఈ సంస్థ భూభౌతిక పరిశోధన, భూగర్భ జల సంపద అన్వేషణ కార్యక్రమాలను, భవిష్య పరిశోధనను, సర్వేలను, భూభౌతిక సాధనాల నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

విమానం నుంచి భూమిని సర్వే చేసే కార్యక్రమాన్ని మేగ్నిటిక్, సింటిలేటింగ్ మీటర్ల సహాయంతో 1967 లో ఆయ ప్రదేశంగా నిర్వహించింది అప్పుడు మైసూరు రాష్ట్రంలో 22 వందల చదరపు కిలోమీటర్ల దూరాన్ని ఈ సంస్థ సర్వే చేసింది. 1968లో మధ్యప్రదేశ్‌లో 20 వేల చదరపు కిలోమీటర్ల మేర సర్వే చేసింది.

డాక్టర్ హరినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సర్వేలలో నిర్వహణ ఇప్పుడు విదేశ కంపెనీలు పనిచేసే ప్రాంతంకంటె బాలతక్కువగా వున్నాయి.

ఒకకిలోమీటర్ సర్వేకి కేంద్ర ప్రభుత్వం ఒక అమెరికా కంపెనికి 100 రూపాయలు ఇచ్చింది. అదే కిలోమీటర్ సర్వే చేయడానికి హైదరాబాద్ సంస్థకు 20 రూపాయలు మాత్రమే ఖర్చు అయింది.

మైసూరు, మధ్యప్రదేశ్‌లలో జరిపిన సర్వేనల్ల పెక్కు పత్రికలు కలిగాయని డాక్టర్ హరినారాయణ్ చెప్పారు.

భూభౌతిక విషయాలను చేకరించడానికి అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అమెరికా జాతీయ పరిశోధనా మండలి ప్రసంగం మొత్తంమీద ఆహ్వానించిన అయిదు సంస్థలలో మన సంస్థ ఒకటని ఆయన అన్నారు.

ఈ విధంగా సేకరించిన సమాచారాలు ప్రపంచంలోని పరిశోధకులకు ఇవ్వడానికి రాష్ట్రపతి జరుగుతుంది.

"కరవు ప్రాంతాలలో భూమిశిస్తు వసూలు నిలిపివేయాలి"

రాష్ట్ర ప్రభుత్వానికి పాత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బాలిరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 24—రాష్ట్రంలోని కరవు ప్రాంతాలలో భూమిశిస్తు వసూలును నిలిపివేయాలని, వ్యవసాయ ఋణాల వసూళ్ళను వాయిదావేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పాతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, కడపప్రాంతాల పరిశీలన కమిటి అధ్యక్షుడు అయిన శ్రీ పి. బాలిరెడ్డి విజ్ఞప్తి చేశాడు.

రాయలసీమ జిల్లాల నుంచి, ఆంధ్ర శ్రీకాకుళం జిల్లాల నుంచి వస్తున్న వార్తల ప్రకారం వర్షం, రాగి, పప్పు దినుసులలో ఎంతలా పూర్తిగా నష్టమైనట్లు తెలుస్తున్నదని ఆయన అన్నాడు. పశుగ్రాసానికి కూడా తీవ్రమైన కొరత ఏర్పడగలదని ఆయన పేర్కొన్నాడు.

వ్యవసాయ కూలీలకు పని కల్పించడానికి చెరువులు మరమ్మతు చేయాలని, బావులు త్రవ్వించాలని ఆయన సూచించారు.

చౌక ధాన్యపు దుకాణాలు తెరవాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని కూడా శ్రీ బాలిరెడ్డి పేర్కొన్నాడు.

మార్కాపురం, దర్శి పొదిలి, కనిగిరి కందుకూరు తాలూకాలలో కూలీలకు పని కల్పించడానికి నాగార్జునసాగర్ కుడి కాల్వ త్రవ్వకం పని ఈ ప్రాంతంలో ప్రారంభించాలని ఆయన సూచించారు.

"పార్లమెంటు రద్దుకు సలహా యిచ్చే హక్కు ప్రస్తుత ప్రభుత్వానికి లేదు"

—డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24 —

ఒక్కరోజు కూడా అధికారంలో వుండడానికి హక్కులేని పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఈనాడు సృష్టించినదని లోకసభలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ ఉద్ఘాటించారు.

ఎన్నికలంటే పాత పాంగ్రెసు భయపడడంలేదని, ఏ దిశలోనైనా ఎన్నికలకు తాము సిద్ధమేనని ఆయన అన్నారు.

పార్లమెంటు రద్దు చేయవలసిందిగా రాష్ట్రపతికి సలహాఇచ్చే హక్కు ప్రస్తుత ప్రభుత్వానికి లేదని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ అన్నారు అందులో పైనాలిటీలోవున్న ప్రభుత్వానికి. అసలు వుండదని ఆయన చెప్పారు.

రాజ్యాంగం క్రింద పార్లమెంటు రద్దు చేసే హక్కు ఒక్క ప్రధానికి మాత్రమే కలదని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వం అస్థిరత్వం కలిగి వుండడం వల్ల ఆయన అన్నారు పార్లమెంటును రద్దు చేసే జాతీయ ప్రభుత్వం ఏర్పడాలి గాని పైనాలిటీ ప్రభుత్వం వుండరాదని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ స్పష్టం చేశారు.

హైదరాబాద్ లో జియోఫిజిక్స్ శాస్త్రవేత్తల మహాసభ

హైదరాబాద్, డిసెంబరు 24 — శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలికి చెందిన పదార్థాన శాస్త్రవేత్తలు, జియోఫిజిక్స్ ప్రొఫెసర్ల సంయుక్త అధ్యక్షతన యీ నెల 27 వ తేదీన హైదరాబాద్‌లో ఒక మహాసభ జరుగనున్నదని.

ఇందులో ఏర్పాటుచేయబడిన సంఘంలో డాక్టర్లు యస్. బాలకృష్ణ, జె. జి. నేగి, హెచ్. కె. గుప్త వుంటారు. మహాసభలో, జాతీయ స్థాయిలో జియోఫిజిక్సు చెందిన పథకాల అమలుకు ఒక ప్రణాళికను తయారు చేస్తారు.

కొత్తగూడెం సమీపాన రెండు లారీ ప్రమాదాలు: 11 మంది దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కొత్తగూడెం, డిసెంబరు 23—

గత 24 గంటల కాలంలో ఇక్కడ జరిగిన రెండు లారీ ప్రమాదాలలో మొత్తం 11 మంది మరణించారు.

మొదటి ప్రమాదం గతరాత్రి ఒంటి గంటకు జరిగింది. ఇక్కడికి 23 మైళ్ళ దూరంలోని పొలంపల్లి వద్ద కలపతో ఎల్లందు వైపు వెడుతున్న లారీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించారు వీరిలో ఇరువురు సహాయకులు వున్నారు.

మరి పదిమందికి గాయాలు తగిలినవి. ఈ ప్రమాదం రోడ్డు మలుపు తిరిగేచోట జరిగింది. ఈ ప్రదేశంలో లోగడకూడా ఒక చిన్న కారుకి, టూరిస్టు బస్‌కి, పెంపోకి ఆర్. టి. సి. బస్సులకి ప్రమాదాలు జరిగాయి.

ప్రమాదానికి గురిఅయిన వారందరు కలపక్రింద పడిపోయారు.

రెండవ ప్రమాదం నేటి సాయంత్రం కొత్తగూడెం. పాల్వంచ మధ్య జరిగింది. పండుచెరుకు తీసుకుని వర్షకాలంనుంచి కొత్తగూడెం వస్తూవుండగా ఈలారీ బోల్తాపడింది.

ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించారు. డ్రైవరికి, క్లీనరికి స్వల్ప గాయాలు తగిలినవి.

యు.పి. అసెంబ్లీనుంచి రాజ్యసభకు బి. కె. డి. అభ్యర్థి ఎన్నిక

లక్నో, డిసెంబర్ 23—ఉత్తరప్రదేశ్ అసెంబ్లీనుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికలో భారతీయక్రాంతిదళ్ అభ్యర్థి శ్రీ శివస్వరూపసింగ్ ఎన్నికైనారు.

శ్రీ శివస్వరూపసింగ్ తన ఏకైక ప్రత్యర్థి శ్రీ రామయాచ్‌రాయ్ (కొత్త కాంగ్రెసు)పై 226-179 ఓట్లతో ఓడించారు

కొత్తకాంగ్రెసు సభ్యుడు శ్రీ పూల్ సింగ్ మృతి కారణంగా ఈ ఉపఎన్నిక జరిగింది.

అం॥ బీహార్ నిర్దేశక సూత్రాలు

పూనా మహాసభలలో రూపొందించనున్నట్టు ఎస్. ఎస్. పి. కార్యదర్శి ఫెర్నాండెజ్ వెల్లడి

బొంబాయి, డిసెంబర్ 23—

ప్రభుత్వంలో పాల్గొంటున్న ఉత్తరప్రదేశ్, బీహార్ పార్టీ శాఖలకు పూనాలో జరిగే ఎస్. ఎస్. పి. జాతీయ సదస్సు నిర్దేశక సూత్రాలను రూపొందించగలదని ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వెల్లడించారు.

ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన ఈ వివరాలు చెప్పారు.

ప్రజల ఆలోచనలలో, రాజాలలో నవజీవితాన్నిచ్చి తీసుకురాగల అత్యుదయ కార్యక్రమం చొరవతో చేయగలరని ఆయన అన్నారు. ప్రభుత్వంలో వున్న, బయట వున్న పార్టీని విప్లవాత్మకంగా మార్చగలరని ఆయన అన్నారు.

జాతీయ సదస్సులో దేశంలోని రాజకీయ పరిణామాలను సమీక్షించి మారుతున్న పరిస్థితులకు తగిన రాజకీయ విధానాన్ని ఎంపార్టీ రూపొందించగలదని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

జనరల్ ఎన్నికలు ముందుగానే జరిగే సూచనలను బట్టి, సదస్సులో పార్టీ ఎన్నికల వ్యూహాన్ని గురించి కూడా చర్చించగలరని ఆయన చెప్పారు. ప్రధాని ఎట్టి నిర్ణయం చేసినప్పటికీ ఎదుర్కొనడానికి పీడగా తమ పార్టీ సిద్ధంకాగలదని ఎస్. ఎస్ పి. వాయకులు చెప్పారు.

పి ఎస్. పి. అధికార కాంగ్రెసుకు కాకలు పెట్టడానికి చేస్తున్న వాయకుల కృషిని వ్యతిరేకించవలసిందిగా ఆయన ప్రజా సోషలిస్ట్ పార్టీ వారికి విజ్ఞప్తి చేశారు.

వివిధ రాష్ట్రాలలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా తమ పార్టీ అవసరమైతే ఇతర పార్టీలతో పొత్తు జరుపుకొంటుందని ఆయన అన్నారు

పొత్తు సమస్యను జాతీయ సదస్సులో చర్చిస్తాయి ఎస్.ఎస్ పి., పి ఎస్. పి.ల మధ్య ఐక్యత గురించిన చర్చ మాత్రం జరగదు.

ఢా ఆక్రమణ ఉద్యమానికి సంబంధించి కూడా సమావేశంలో చర్చలు జరగవచ్చునని తెలుస్తున్నది

శ్రీ కర్పూరీ ఠాకూర్ బీహార్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన అనంతరం పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చినందువల్ల, ఆ పదవికి పూనా సదస్సులో ఎన్నిక జరుగుతుంది.

ఈ పదవికి పెక్కుమంది పేర్లు వినవస్తున్నాయి. కాని ప్రముఖంగా వినవస్తున్నది శ్రీ మధు లిమాయే పేరు.

పార్టీ కార్యవర్గ సమావేశం 25, 26 తేదీలలో జరుగుతుంది.

మధ్యంతరం ఎన్నికలపై వారం రోజులలో నిర్ణయం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23— లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరపాలా, అవసరం లేదా అన్న విషయమై ప్రభుత్వం "వారం రోజులలో నిర్ణయం గైకొనగలదని కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు

ఆయన పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ మధ్యంతరం ఎన్నికలకు మీదు ముఖులా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

ఆయన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎన్నికలు మామూలుగా 1972 లో జరిగినపక్షంలో 1967 జనవరి ఎన్నికలలో కాంగ్రెసు గెలుచుకొన్న 281 స్థానాలను తమ పార్టీ సంపాదించగలదని ఆయన అన్నారు.

మధ్యంతరం ఎన్నికలపై కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో భిన్నాభిప్రాయాలు వున్నాయి. ఈ సమస్యను వర్కింగ్ కమిటీ చర్చించ గలదని అనుకుంటున్నారు.

ఎన్నికలకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా లేదు కనుక మధ్యంతరం ఎన్నికలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ సుముఖంగా లేరని తెలుస్తున్నది.

తన సహచరులతో శ్రీ సుభాడియా చర్చలు

లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగిన పక్షంలో తమ పార్టీ విజయావకాశాలను గురించి రాజసాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తన సీనియర్ సహచరులతో హైదరాబాద్‌లో చర్చలు జరిపారు.

వర్కింగ్ కమిటి సమావేశంలో పాల్గొనడానికి వెడుతున్న శ్రీ సుఖాడియా మధ్యంతరం ఎన్నికలకు సుముఖంగా వున్నట్టు ఆయన సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

బెంగుళూరు, డిసెంబరు 23— బెంగుళూరు సిటీ పాతకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వై. రామచంద్ర నేడు తన పదవికి రాజీనామా చేశారు. "కర్నాటకలో ఎన్నికలలో మేము విపరీతమైనవి అని ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నాడు.

బిర్లాగ్రాంలో ప్రశాంత పరిస్థితి

మేజిస్ట్రేట్ చేతర్యూపొడిగింపు

ఇందోర్, డిసెంబర్ 23— పోలీసు తుపాకి కాల్పులకు, దౌర్జన్య చర్యలకు గురి అయిన నాగ్దా, బిర్లాగ్రాంలో ఉజ్జయిని జిల్లా మేజిస్ట్రేట్ మరొక 24 గంటలపాటు కర్ఫ్యూను పొడిగించారు.

దౌర్జన్య చర్యల ద్వారా 30 మంది పోలీసువారితో సహా మొత్తం 38 మందికి గాయాలు తగిలాయని అధికారులు ప్రకటించారు. ఇంతవరకు 17 మందిని అరెస్టు చేశారు.

నిన్న జరిగిన పోలీసు కాల్పులపై అసిస్టెంట్ కలెక్టర్‌తో కూడిన ప్రతినిధి వర్గాన్ని దర్యాప్తుకై సంబర్చలయించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ సమరీ సింగ్ ప్రకటించారు.

నేడు బిర్లాగ్రాం ప్రశాంతంగా వున్నప్పటికీ, పూర్తి ప్రశాంతత ఏర్పడడానికి మరో పదిరోజులు కాలం అవసరమని ఎస్. పి. అన్నారు.

దౌర్జన్య చర్యలకు పూనుకున్న కార్మికులపై ఆత్మరక్షణార్థం పోలీసులు 22 రౌండ్లు కాల్చారని ఆయన డ

రుగు దేశాలతో మైత్రీ సంబంధాలు

ఇండియా అభిలషిస్తున్నట్లు ప్రధాని ప్రకటన

అయితే ఎవరైనా దురాక్రమణకు సాహసిస్తే తుదివరకు పోరాడగలమని హెచ్చరిక

శ్రీనగర్, డిసెంబరు 23 —

ఇతర దేశాలతో ముఖ్యంగా ఇరుగు పొరుగు దేశాలతో స్నేహసంబంధాలను నెలకొల్పుకొనాలని ఇండియా అభిలషిస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నే డిక్కడ చెప్పారు.

డెనంపనితితంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇరుగుపొరుగు దేశాలతో స్నేహసంబంధాలు నెలకొల్పుకొనడం అవసరమని అమె స్పష్టంచేశారు.

కొత్త చేతనంతో హుషారైన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అదే సమయంలో మనపై ఏదేశమైనా యుద్ధానికి దిగనిదితే తుదివరకు పోరాడతాము" అని ప్రధాని హెచ్చరించారు.

కీలకమైన సరిహద్దు ప్రాంతంలోవున్న ప్రజల లోగడ ఇండియాపై దురాక్రమణ జరిగినప్పుడు ఎదుర్కొన్నట్లుగానే శత్రువు అను ప్రతిఘటించాలని అమె కోరారు.

ఈ సమావేశం ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ఇంటివద్ద జరిగింది.

ఇండియా పోషణం వైపు పురోగమించకుండా విరోధించడానికి కొంతమంది స్వార్థపరులు యత్నిస్తున్నారని. అయితే ప్రజల ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఎట్టి చర్యను తాను సహించబోనని అమె స్పష్టం చేశారు

ఐక్యరాజ్య సమితిలో భూటాన్‌కు సభ్యత్వం

న్యూయార్క్, డిసెంబరు 23 — ఐక్యరాజ్యసమితిలో భూటాన్ కు సభ్యత్వమిచ్చారు.

డబ్బు కావాలా !

హ్యాబర్‌డేలు — మిల్లులు — వ్యాపారము — ప్లాంటేషన్లు ఆస్తులు — భవనములు — లిమిటెడ్ కంపెనీలు ఏగైరాలపై తగిన పద్ధతిపై రు. 20,000/-లు మరియు అ పైన ఫైనాన్సు చేయబడును.

దేవ్‌కరన్ నాన్జీ షా,

శాంతిభవన్, 5 వ ఫ్లోర్, జావేరీబజారు కార్నర్, కల్బాదేవిరోడ్, బొంబాయి-2, ఫోను. 329100.

ముఖ్య ప్రకటన



ప్రస్తుతంవున్న కొత్త 1971 మోడల్, టెడర్ ఫ్రూఫ్, కంఫర్టెబిల్, అందమైన కాబినెట్ కలిగివున్న సింగర్ మేజర్ 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు 10/-ల బాయిదాలపై ఇపుడు అత్యమవుతున్నాయి. 5 సంవత్సరాల గ్యారంటీ. ధర రు 260/- మాత్రమే. కావలసినవారు వెంటనే పూర్తిపేరు, సరియైన చిరునామా ఇంగ్లీషులో వంపాలి. వస్తువు పార్సెలులో పంపబడును.

GERMAN AGENCIES (AJV)
Gandhinagar, Delhi-31.

భారత, నేపాల్ వాణిజ్య ఒప్పందం

స్థూలంగా అంగీకారం కుదిరినదట

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—భారత నేపాల్ దేశాల మధ్య కొత్త వాణిజ్య ఒప్పందానికి సంబంధించి విస్తృత జరిగిన చర్చలలో స్థూలమైన అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

గత రాత్రి విదేశ వాణిజ్యం మంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రా, నేపాల్ వాణిజ్య మంత్రి నవరాజ్ మలేది మధ్య జరిగిన చర్చలలో ఈ ఆశావహమైన పరిణామమేర్పడినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలు గత రాత్రి నాలుగు గంటల పాటు జరిగాయి. తిరిగి నేటి ఉదయం కూడా కొనసాగనని శ్రీ మలేది నేటి ఉదయం ఖట్మండూ వెళ్ళారు.

ఒప్పందం వివరాలను ప్రతినిధివరాలు తయారు చేస్తారు.

తూర్పు పాకిస్తాన్ పటణంలో అల్లర్లు

అసెంబ్లీకి ఎన్నికైన అవామీలీగ్ సభ్యుని హత్య

న్యూఢిల్లి, డిసెంబర్ 23 — తూర్పుపాకిస్తాన్‌లోని పాబ్నా పటణంలో నేడు ఆందోళనకరంగా చెలరేగిన అల్లర్లలో కొత్త అసెంబ్లీకి ఎన్నికయిన సభ్యునిలోనహా ముజిబుర్ రహ్మన్‌కు చెందిన అవామీలీగ్ కార్యకర్తలు ఇద్దరు మరణించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అఖండ విజయం సాధించిన షేక్ ముజిబుర్ రహ్మన్ అవామీలీగ్ కార్యకర్తలను. పీకింగ్ అనుకూల అబ్దుల్ హమీద్ ఖాన్ వర్గానికి మధ్య సంఘర్షణ చెలరేగినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ఇవాళ సాయంత్రం జరిగిన అల్లర్లలో ఇద్దరు వ్యక్తులు గురికాగా, వారిని ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

15 లక్షల విలువ చేసే వజ్రాలు

ఒక విమాన స్టివార్డ్‌నుంచి బొంబాయి అధికారుల స్వాధీనం

బొంబాయి, డిసెంబర్ 23 — కాంటాక్ విమానాశ్రయంవద్ద బొంబాయి కస్టమ్స్ అధికారులు ఒక అంతర్జాతీయ విమానం స్టివార్డ్‌ను సోదాచేసి సుమారు 15 లక్షల విలువగల వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు.

దేవిడ్‌గా దెసాయిటి అనే ఈ వ్యక్తి నిర్దోషిగా వదిలివేస్తున్నారు. ఇతడు బెల్జియన్ జాతీయుడు.

సోదాచేసేందుకోసం ఇతడిని నిర్బంధం లోనికి తీసుకున్నారు.

'జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం ఇండియాలో అంతర్భాగం'

కరాచీకి భారత ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లి, డిసెంబర్ 23 —

1947 లో ఇండియాలో జమ్మూ-కాశ్మీర్ చేరినప్పటినుంచి అది ఇండియాలో అంతర్భాగమని, ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చజాలరని పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం స్పష్టం చేసింది.

రెండు దేశాల మధ్య అపరిష్కృతంగా వున్న సమస్యల పరిష్కారానికి దైవ్రపాక్షిక చర్చలు దవడానికి తాము సిద్ధంగా వున్నామని పాకిస్తాన్‌కు ఇండియా తిరిగి సూచించింది.

ఈ సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్ సహకరించి, వాస్తవ దృక్పథాన్ని అవలంబించగలదన్న ఆశాభావాన్ని రష్ట్ర వ్యక్తం చేసింది.

కాశ్మీరుమంచి పాకిస్తాన్ ఇప్పటికైనా వైదొలగాలంటే తాము ఆశిస్తున్నట్టు ఢిల్లీలోని భారత హైకమిషనర్‌కు పంపిన రెండు లేఖలలో భారత విదేశాంగ శాఖ పేర్కొన్నది.

కాశ్మీర్ సమస్య శాశ్వతంగా పరిష్కారమైనదని జూలై 14వ తేదీన శ్రీనగర్‌లో శ్రీమతి గాంధి చేసిన ప్రకటనపై పాకిస్తాన్ పంపిన నిరసనకు సమాధానంగా భారత ప్రభుత్వం ఈ లేఖలు పంపింది.

ఇండియా ఈ లేఖలను అక్టోబర్ 19న ఒకటి, డిసెంబర్ 19న మరొకటి పంపింది.

డిసెంబర్ 19 వ తేదీన పాకిస్తాన్ హైకమిషనర్‌కు పంపిన "నోట్"లో ఇండియా ఈ క్రిందివిధంగా తెలియజేసింది:

"1947 లో జమ్మూ-కాశ్మీర్ ఇండియాలో చేరినప్పటినుంచి. ఆ రాష్ట్రం పూర్తిగా భారత భూభాగమని పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలుసు.

"ఈ వాస్తవాన్ని ఎవరూ మరుగుపరచజాలరు."

అయితే, పాకిస్తాన్ ఇప్పటికీ కాశ్మీర్‌లో 3233 చదరపు కిలోమీటర్లు భారత భూభాగాన్ని ఆక్రమించుకుని వున్నదని ఆ లేఖలో పేర్కొన్నారు.

అక్టోబర్ 19 వ తేదీన పంపిన లేఖలో రెండు దేశాల మధ్యగల సమస్యలన్నింటికి సామరస్యపూర్వకమైన పరిష్కారం కనుగొనాలన్న లక్ష్యంతో ద్వైపాక్షిక చర్చలు జరపాలని ఇండియా సూచించింది.

రెండు దేశాల మధ్య అపరిష్కృతంగా వున్న సమస్యల పరిష్కారానికి రెండు దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొనడం అవసరమని అయన పేర్కొన్నారు.

ఈ విషయంలో ఇండియా చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ తిరస్కరించడంవల్ల భారతప్రభుత్వం నిరాశ పెట్టబడింది.

ఇంజినీరింగ్ పట్టభద్రులకు సహాయ పథకం

ఆంధ్రలోకూడా కేంద్రాలు నెలకొల్పే అవకాశం

న్యూఢిల్లి డిసెంబర్ 23 — వ్యవసాయ పరిశ్రమలలో పారిశ్రామికవేత్తలు కాదలచిన ఇంజనీరింగ్ పట్టభద్రులకు సహాయం చేసే పథకం గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది. దీనివల్ల ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా, వ్యవసాయంలో యాంత్రీకరణ వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవకాశం ఏర్పడుతుందని కేంద్రం పేర్కొన్నది.

యువవర్గపట్టభద్రులకి సహాయం చేయడానికి డివ్యూటి డైరెక్టరీకు హోదాలో ఒక అధికారిని నియమించవచ్చునని పథకం పరిధాన. అమ్మకానికిముందు. తదుపరి సర్వీసింగ్ కోసం గ్రామాలలో కేంద్రాలను నెలకొల్ప వచ్చునని సూచించారు.

నిరుద్యోగసమస్య ఎక్కువగావున్న ఆంధ్ర ప్రదేశ్, బిహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఒక్కొక్క రాష్ట్రంలో 30 కేంద్రాలను నెలకొల్పాలని సూచించారు.

టిక్కెట్టులేని రైలు ప్రయాణీకుల తనిఖీ

విజయవాడ ప్రాంతంలో 250 మంది పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 23 — దక్షిణ మధ్యరైల్వే డిసెంబరు 15 నుంచి 17 వరకు మూడు రోజులపాటు విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారిపై తనిఖీ కార్యక్రమం నిర్వహించింది.

మొత్తం 250 మంది టిక్కెట్ లేకుండా ప్రయాణం చేసేవారిని జరిమానా లేకుండా లగేజి తీసికెళ్లేవారిని 143 మందిని పట్టుకున్నారు. మొత్తం 4619 రూపాయలు వసూలు చేశారు

దొంగతనం నేరారోపణపై ఇరువురి అరెస్టు

వరంగల్ పోలీసుల చర్య

వరంగల్, డిసెంబర్ 23 — స్టేట్ బ్యాంకి ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి కార్యాలయంలో ఎనిమిది వేల అంపాదరిలోనన్న ఆరోపణపై పోలీసులు ఇరువురిని అరెస్టుచేశారు.

నిందితులు బ్యాంకిలో క్యాషియర్ దృష్టిని మళ్ళించి ఎనిమిదివేల రూపాయలను అపహరించినట్లు చెబుతున్నారు.

నిందితులను వరంగల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ జైలు కస్టడీలో వుంచారు.

హజారీబాగ్ వద్ద ట్రక్కు బోల్తాపడి ఏడుగురి మృతి

హజారీబాగ్, డిసెంబరు 23 — హజారీబాగ్ వస్తున్న ఒక ట్రక్కు నేషనల్‌పార్క్ వద్ద బోల్తాపడగా ఏడుగురు మరణించినట్లు, అయిదుగురు గాయపడినట్లు తెలుస్తున్నది.

పాకిస్థాన్ ఆయుధాలనుంచి వస్తున్న ట్రక్కు డ్రైవర్ ఎదురుగావస్తున్న బస్సును తీసుకోకుండా తప్పుకొనడానికి ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదానికి గురిఅయింది.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఢిల్లీలో తపాలా బిళ్ళల ప్రదర్శన

న్యూఢిల్లి, డిసెంబర్ 23 — దేశంలో జాతీయ స్థాయిలో తపాలా బిళ్ళల ప్రదర్శనను జనవరి ఇరవై మొదటి వారి అని కేంద్రరేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఢిల్లీలో జాతీయ తపాలా బిళ్ళల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

1854 లో పోస్టాఫీస్ ప్రారంభించిన దగ్గరనుంచి తపాలా శాఖ విడుదల చేసిన రకరకాల తపాలా బిళ్ళలను బయటవారు సేకరించిన తపాలా బిళ్ళలను ఈ ప్రదర్శనలో చూపుతున్నారు.

"నేతాజీ సజీవంగా వున్నట్టు చెప్పడం అసత్యం"

బోస్‌కు దుబాసీగా పనిచేసిన జోసెఫ్ వెల్లడి

త్రిచూర్, డిసెంబర్ 23 — నేతాజీ ఇంకా సజీవంగా వున్నట్టు చెప్పడం శుద్ధ అబద్ధమని రెండవ ప్రపంచ యుద్ధకాలంలో నేతాజీకి దుబాసీగా పనిచేసిన జోసెఫ్ ఎలం ప్రకటించారు.

నేతాజీతో తనకున్న వ్యక్తిగత సంబంధాలనుబట్టి నేతాజీ అజ్ఞాతవాసంలోకి వెళ్ళవలసిన అవసరం కనిపించడం లేదని అయన అన్నారు.

నేతాజీ ప్రస్తుతం మావో సేటుంగ్ పంథాదారుగా మరి చేసూవున్నట్టు వచ్చిన వార్తలు ప్రస్తావించి నేతాజీ వంటి దేశభక్తుడు విదేశాలలో వుండిపోవడం అసంభవమని అయన అన్నారు.

నేతాజీ విమాన ప్రమాదంలోనే మరణించారని అయన చెప్పారు.

షా నవాజ్‌ఖాన్ కథనం

న్యూఢిల్లి డిసెంబర్ 22 — 1962లో నేతాజీ దర్యాప్తు కమిటీ చెయిర్మన్‌గా పని చేసిన షానవాజ్‌ఖాన్, ఆ కమిటీపై నిర్మాణ పత్రికి తెల్పారనడం నిజంకాదని చెప్పారు.

భోస్లా కమిటీముందు సాక్ష్యం చెబుతూ అయిన ఈ విషయాలు చెప్పారు. కమిషన్ 25 మంది సాక్షులను విచారించింది.

శ్రీ రాధాకృష్ణన్ సాక్ష్యం

కమిషన్ డిసెంబరు 15 వ తేదీనుంచి మద్రాస్‌లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సాక్ష్యం తీసుకుంటారు.

ఈ విషయమై శ్రీ రాధాకృష్ణన్‌కు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది

"తమిళనాడు అసెంబ్లీని రద్దు చేయాలి"

గవర్నర్‌కు ఆరుగురి ప్రతినిధివరం మెమొరాండం

మద్రాసు, డిసెంబర్ 24 — రాజ్యాంగం ప్రకారం గవర్నర్‌కువున్న సంపూర్ణాధికారాల క్రింద తమిళనాడు శాసనసభను రద్దుచేయాలని కోరుతూ నేడు లాయర్లు, జర్నలిస్టులు ఆరుగురు సభ్యులుగా గిం ఒక ప్రతినిధి వర్గం రాష్ట్ర గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్‌కు ఒక మెమొరాండం సమర్పించింది

ప్లామెంటరీ వ్యవహారాల బ్యూరో అధ్యక్షుడు ఏర్పడిన ఈ ప్రతినిధివర్గం ఈ మెమొరాండం తయారుచేసింది.

వివిధ రాజకీయ పార్టీల సహకారంతో రాష్ట్ర శాసనసభలో స్థానాలు సంపాదించిన డి. ఎం. కెమ, దానిలో సహకరించిన స్వతంత్ర, మార్క్సిస్టు పార్టీలు ఇవుడు నేడునిడి పోయినందున డి ఎం కె. ప్రజలకు ప్రాతినిధ్యం వహించ జాలదని వారు అందులో పేర్కొన్నారు.

1972 వరకు ఓటర్లు నేటివుండనక్కర్లేదని వారు అన్నారు.

నరేంద్రపురం మార్కెటింగ్ సొసైటీ

కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, డిసెంబరు 24 — తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా నరేంద్రపురం మార్కెటింగ్ సొసైటీ పాలక వర్గం ఎన్నికలు మొన్న ముంగండలో జరిగాయి.

తాలూకా కోపరేటివ్ బ్యాంకు రిజిస్ట్రారు శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి ఎన్నికలను నిర్వహించారు.

పాలకవర్గం అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు శ్రీ రాజి సన్నేశ్వరరావు, శ్రీ బొడుసు వీరవెంకట సత్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయారు.

డైరెక్టర్లుగా శ్రీయుతులు పుయ్యూరి చిన సూర్యనారాయణరాజు, ఎర్రాప్రగడ వెంకట సుబ్బారావు తదితర శ్రీరామ్మూర్తి, నల్లా సూర్యనారాయణమూర్తి, ముక్కొమల సూర్యనారాయణమూర్తి ఎన్నికయారు.

ఈ సంస్థ లక్షరూపాయల మూడార్థంతో, నూటపదహారుగురు సభ్యులను కలిగి వున్నది.

విద్యుచ్ఛక్తి

అంబాజీపేట డిసెంబరు 24 — కొత్తపేట పంచాయతీ సమితికి చెందిన ఊడుమూడికి స్పష్టంచేసిన విద్యుచ్ఛక్తి సరఫరాకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ తదితర వస్తి సుబ్బారావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ గ్రామంలో విద్యుచ్ఛక్తి విస్తరణకు గ్రామస్థులు ఎడువేల రూపాయలను విరాళం ఇచ్చారు.

సభలో శ్రీ తదవర్తి సుబ్బారావు, ఎలక్ట్రికల్ మూవర్ ఫైజర్ శ్రీ ఎస్. రామకృష్ణారావు ప్రసంగించారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ వందిరి సూర్యన్న వందన సమర్పణం కావించారు.

రెడ్‌క్రాస్ సంస్థ

అంబాజీపేట, డిసెంబరు 24 — ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ గోదావరి సెంట్రల్ డెల్టా ఎలిపిల ప్రాంతివారి ఆధ్వర్యాన స్వర్ణోత్సవం కార్యక్రమాలు మొన్న కొత్తపేటలో జరిగాయి భారత స్కౌట్స్ గైడ్స్ ఇచ్చిన వందన స్వీకారం తదుపరి అమలాపురం ఆర్.డి.ఓ. శ్రీ ఎస్. మదన్ మోహన్ రెడ్డి ఉత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు.

శ్రీ వి. వి. సుబ్బారావుదొర స్వాగతం పలికారు. శ్రీ వి. వెంకటరామయ్య వివేచనను సమర్పించారు.

సభలో వి.డి.ఓ. శ్రీ తదవర్తి సుబ్బారావు సమితి అధ్యక్షులు శ్రీ కొమారి రాజు కృష్ణరాజు, శ్రీ తి వీరభద్రయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సారస్వత, వ్యాపారపర పోటీలలో గెలుచుకొన్న వారికి శ్రీమతి లిల్లి మదనమోహన రెడ్డి బహుమతి ప్రదానం కావించారు.

కర్నూలు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం

నాలుగు కోట్లు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 24 — జిల్లా అభివృద్ధికి ప్రాంతంలో అనావృష్టి కాటక పరిస్థితులను క్రమేణా తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాన్ని పంజూరు చేసింది. వార్షిక పంచవర్ష ప్రణాళికాకాలంలో 1970-71 నుంచి 1973-పంచవర్షాలలో వరకు నాలుగేళ్లపాటు ఈ కార్యక్రమం అమలుకు ఎటూ కోటి రూపాయల చొప్పున నాలుగుకోట్ల రూపాయలను ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

శ్రీమతి విజయమూరి సీతాదేవికి ప్రముఖుల ప్రశంసలు

స్థానిక శ్రీ వెంకటేశ్వర టైలరింగ్ ఎంప్లాయిమెంట్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి సుందరాదేవి ఆధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగిన సభలో ప్రసంగించిన వక్తలు ప్రముఖ గాయకురాలు శ్రీమతి విజయమూరి సీతాదేవి ప్రతిభను ప్రస్తుతించారు.

సభలో ప్రసంగించినప్రముఖులలో కుమారి పద్మ (జిల్లా మహిళా సంక్షేమాధికారిణి) కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచారాల అధికారి శ్రీ ఎన్. సుబ్బారావుకలరు. (శ్రీమతి విజయమూరి సీతాదేవి హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో పనిచేస్తున్నారు)

చెరువు బెంగాల్ గ్రామంలోని గ్రామీణులు శ్రీదేవి. ఇరువురు పాడుకొనే జానపదాలను రికార్డు చేయడానికి ఈ నెల 18వ అమె ఇక్కడికి వచ్చారు కర్నూలులోని నేతాజీహోమ్ ప్రసూతాలయలో కూడా జానపద పాటలను రికార్డు చేశారు. శ్రీమతి సీతాదేవి జిల్లా పరిషత్తు సభ్యురాలు శ్రీమతి పమిందరా దేవిహోమ్ కుమారి పద్మోతోను గోష్ఠి జరిపి దానిని రికార్డు చేశారు.

గవర్నమెంట్ ప్రెస్ ఉద్యోగుల సంఘం

కర్నూలులోని గవర్నమెంటు ప్రెస్ ఉద్యోగుల సంఘ మాజీ కార్యదర్శులకి ఈ క్రిందివారు ఎన్నికయారు.

అధ్యక్షులు శ్రీ విజాముద్దీన్ ఉపాధ్యక్షులు సర్వశ్రీ వి. జేజన్న తిమ్మనరావు ఎస్ యూనన్న కార్యదర్శి శ్రీ జె తిమ్మనయ్య సహాయకార్యదర్శులు శ్రీయుతులు ఎం లక్ష్మీరెడ్డి ఎ. లక్ష్మీరెడ్డి కోశాధికారి శ్రీ ఎం, వెంకటస్వామి.

హుజూరాబాద్ తాలూకా క్రీడోత్సవాలు

హుజూరాబాద్, డిసెంబరు 24 — కరీంనగరం జిల్లా హుజూరాబాద్‌లో నలుగురోజులపాటు తాలూకా టోర్నమెంట్సు జరిగాయి ఈ క్రీడోత్సవాలకి స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటు ప్రారంభోత్సవం చేశారు టోర్నమెంట్సులో గ్రామాలనుంచి విద్యార్థులు. క్రీడాకారులు పాల్గొన్నారు.

చివరిరోజు పథకు పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. జగన్నాథనాయుడు అధ్యక్షత వహించారు.

అనంతరం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎల్. ఎం. వి. అధ్యక్షులు శ్రీ వి రామగోపాలరావు బహుమతి ప్రదానం చేశారు.

తహసీల్దారు శ్రీ వి. దయాకరరావు వివేచనను తదిదారు.

అన్నైజింగ్ పెక్రటరీ శ్రీ ఎ లింగయ్య క్రీడోత్సవంలో క్రీడాకారులు ప్రదర్శించిన క్రమశిక్షణాయుత అవేళాన్ని ప్రశంసించారు.

టోర్నమెంట్సుకు ప్రదాన కార్యదర్శిగా శ్రీ ఆర్. వి. దేశముఖ్ వ్యవహరించారు.

కాకినాడలో గ్రంథం ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ డిసెంబరు 24 — మొన్న ఇక్కడి దివ్యజ్ఞాన సమాజ మందిరంలో స్థానిక పి ఆర్ ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి వి. బలవంతరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ గిరిమెళ్ళ వీర రాఘవుడు రచించిన "శైవతత్వ మూర్తులు" అనే గ్రంథాన్ని శ్రీ కావ్యం అప్పలాచార్యులు ఆవిష్కరించారు.

సర్వశ్రీ వి. వివేకానందమూర్తి, బులుసు వెంకటేశ్వరు, లక్ష్మీరాజ జానకిరామారావు తొట్టెల్ల కృష్ణ బ్యాంకాత్మ ముదుకుర్లు సత్యనారాయణ, చేట్లోయ దాల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి గ్రంథ ప్రశస్తి తెలిపారు

సభా తీర్మానంతో కృతజ్ఞతకు "మూర్తి తత్వ విశారద" బిరుదునిచ్చి కవి సన్మానం చేశారు.

సభలో శ్రీ తదవర్తి సుబ్బారావు, ఎలక్ట్రికల్ మూవర్ ఫైజర్ శ్రీ వి. ఎస్. రామకృష్ణారావు ప్రసంగించారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ వందిరి సూర్యన్న వందన సమర్పణం కావించారు.

శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మికి తమిళ ప్రదానం

తమిళ్ ఇసయి సంఘంచే

మద్రాస్ డిసెంబరు 24 — ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మికి తమిళ ఇసయి సంఘంవారు "ఇసయి పరారింగళ్" అన్న బిరుదు ప్రదానం చేశారు.

సంఘం 28వ వార్షికోత్సవం ప్రారంభం సందర్భంగా ఐక్యరాజ్యసమితి అధికారి శ్రీ పి. నరసింహం ఈ బిరుదు ప్రదానం చేశారు

ఈమెను గౌరవించడం ద్వారా ఇసయి సంఘం తనను తాను గౌరవించుకుంటున్నదని అయన అన్నారు.

ఇసయి సంఘం ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి సుబ్బులక్ష్మి సన్మానించారు.

సోమశిల కిసాన్ స్పెషల్ ట్రెయిన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు డిసెంబరు 24 — సోమశిల ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రచారానికి వివరించడానికి నెల్లూరు జిల్లా కు చెందిన రైతుల ప్రతినిధి వర్గం ఈనెల 21 వ తేదీ పాయంత్రం ఇక్కడినుంచి సోమశిల కిసాన్ స్పెషల్ ట్రెయిన్‌లో ఢిల్లీకి వెళ్లారు. ఈ ప్రతినిధి వర్గంలో సంఘాలకు ప్రతిపాదులు. అధ్యక్షులు రైతులు, జిల్లాలోని ప్రముఖులు, కొందరు జానపద బృందం 585 మందిపైగా వున్నారు. వీరు ఢిల్లీకి చేరేముందు హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకొంటారు. శనివారం ఉదయం ఢిల్లీలో ప్రధానిని కలుసుకొని సోమశిల ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసిన అవసరాన్ని వివరిస్తారు.

ఇక్కడికి సుమారు 60 మైళ్ల దూరాన వున్న సోమశిలవద్ద పెన్నానదిపై ప్రాజెక్టును నిర్మించాలని జిల్లాలోని రైతులు దాదాపుగా అందోళన కొనసాగిస్తున్నారు ఈ ప్రాజెక్టు వల్ల నెల్లూరు జిల్లాలో దాగా వెనుకబడిన దక్షిణప్రాంతపు తాలూకాలవారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది

సోమశిల కిసాన్ స్పెషల్ ట్రెయిన్ వచ్చేనెల 5వ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తుంది.

బిక్యరాజ్యసమితి, డిసెంబరు 23— 1972 బిక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం న్యూయార్క్‌లోగాక జెనీవాలో ఏర్పాటుగావచ్చునని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది

సవరణ

No. 25694-D1.00 తేది 19.2.70

చిట్ టెండరు నోటీసు

నెం. 25694-D3.60

తేది 2-11-70 నరు సవరణ

ఈ క్రింద సుదిహరించినవరకి కిందిద్దు తీసుకొను రోజు 22.12.70 నుండి 20 1.71 వరకు మార్చబడినది.

నివేదిక:. విజయవాడ మధ్య మద్రాసు-కలకత్తా రోడ్డు నేషనల్ హైవేను 5 డైవర్షన్ రోడ్డు కి.మీ. 8.665 నుండి 18.669 వరకు తిప్పర్చు కట్టడాలు

కిందిద్దు ఫారముల కొరకు దరఖాస్తులను తీసుకొను తేది 9.1.71 వరకు పొడిగించబడినది. కిందిద్దు షెడ్యూళ్ళు 14.1.71 నుండి 19.1.71 వరకు ఇవ్వబడును.

మిగత వివరములలో మార్పులేదు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్,

సూపరింటెండింగు యింజనీరు, ఏ డివిజన్, రోడ్సు అండ్ బిల్డింగ్సు, కాకినాడ, కాకినాడ సర్కిలు.

తంత-తపాల శాఖ

డాడ్జి మోడల్ B6D 300-119 W. B వానిని (2 లిటర్) పై బాడీ నిర్మించుటకు డైరెక్టరు జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ వారిచే అప్రూవ్ కావింపబడిన ఇంధన (ప్రనిధి చెందిన సంస్థల నుండి టెండరు పిలువబడిన కిందిద్దు 1-1-71 తేదీ మధ్యాహ్నం గం 3.00లకు లోపు చేరువట్లు పోస్టుమాస్టరు జనరల్, ఆంధ్ర సర్కిల్ హైదరాబాదు వారికి కోరబడుచున్నవి. వివరణకేసిన సెలు, అయిలమిలు, కంట్రాక్టు పరతులు, బ్లూప్రింటు డ్రాయింగులు వగైరాలకు రు. 5/- ఏ పోస్టాఫీసులో నైనా చెల్లించి రశీదు అర్థిర్థనతోపాటు ఎంపి పొందవచ్చును. స్పెసిఫికేషన్లు వగైరాలకు అధ్యక్షులు డైరెక్టరు ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్ వారికి 23-12-70 తేదీన, గం 3.00కు చేరాలి. మరుతుడు, బిడ్డరగల (సకారము కొండిపు కొండదుదారులు స్పెసిఫికేషన్లు డ్రాయింగులు వగైరాలు డైరెక్టరు ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్ వారినుండిపొందిన తర్వాత దాఖలు చేయవలయును.

davp 710'581)/70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. (రహదార్లు, భవనములు) శాఖ

నెల్లూరు డివిజను

చిట్ టెండరు నోటీసు

నెంబరు 4/70-HD

పేలువేసిన కిందిద్దు i, ii, iii క్లాసు పరిమైన అనుభవముగల మాదిన పద్ధతిపై రిజిష్టరు అయిన కాంట్రాక్టర్ల వారిచేతనుండి ఈ దిగువ కనపరిచిన పనులకు గాను లమ్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు, భవనముల శాఖ గారిచే తేది 20-1-1971 సాయంకాలము గం॥ 4.00 వరకు తీసుకొనబడును కిందిద్దు అదేరోజు సాయంకాలము గం॥ 4.1/ లకు తెరవబడును.

2. కిందిద్దు ఫారము పొందుటకు దరఖాస్తు పరకు చలానాతో జతపరచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R & B) వారి ఆఫీసుకు 15-1-71 తేదీ లోపల చేరినయెడల అంగీకరింపబడును.

3. కిందిద్దు ఫారములు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో 15.1.71 తేదీ నుండి 19-1-71 తేదీ వరకు అమ్మకపు ఎన్నికతో కిందిద్దు ఫారముయొక్క దిగువ మదిహరించిన ఖరీదు మొత్తమును నెల్లూరు డివిజన్ (R & B), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి వద్దకు "III అదర్ రెమిటెన్సెస్ (III Other remittances) క్రింద చలానాకట్టి, పరిదు చలానా జతపరచి, దరఖాస్తు ఎగ్జిక్యూటివ్

"కక్షలను, కార్పణ్యాలను మరి మరచిపోదాము"

మల్లాదిగ్రామం సభలో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి) గుంటూరు డిసెంబరు 24 —

"కక్షలను కార్పణ్యాలను మరి మరచిపోదాము పరస్పరం సహకారంతో, ఐకమత్యంతో అభివృద్ధిని సాధించుకుందాము. జాతి, మత, కుల విభేదాలను, మనస్పర్థలను మనం తొలగించుకుందాము" అని నిన్న ఉదయం మల్లాది గ్రామంలో జరిగిన బహిరంగసభలో కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య విజ్ఞప్తి చేశారు.

పేద ప్రజల అభివృద్ధికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దైర్యస్థైర్యాలతో అనేక ప్రణాళికలను రూపొందిస్తున్నదని. శీఘ్రకాలంలోనే మన సమస్యలు పరిష్కారం కాగలవని ఆయన పేర్కొన్నారు

జిల్లా రిజిస్ట్రార్ శ్రీ ఎ. ఎల్ నరసింహారావు శ్రీ రఘురామయ్యకు సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, పొగాకు, మిర్చి, పసుపు దిగుమతి మొదలయిన వాణిజ్యసంబంధ ఎంతో వ్యయప్రయాసలతో ఎండి పోతే బీడికి వచ్చే నష్టానికి దిగుబడి ఎడిపోతున్నాయని. విద్య పేద కోవడానికి ఆర్థిక స్థోమతు లేకపోవడంచేత రైతులు పిల్లలతాలను పొందలేకపోతున్నారని కనుక "ఫుడ్ కార్పొరేషన్ ఆఫ ఇండియా"ను నెలకొల్పినట్లే వాణిజ్య పంటలకు కూడా కార్పొరేషనును ఏర్పాటుచేసి రైతుల దుస్థితిని తొలగించవలెనని సూచించారు.

శ్రీ రఘురామయ్య రైతులకు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ శాసనసభ్యుడు శ్రీ జి. వి. రత్నయ్య శ్రీ ఇండ్ల మూడి సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

జూపూడి

నిన్న మధ్యాహ్నం జూపూడిలో జరిగిన బహిరంగసభలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, "ప్రతి గ్రామానికి విద్య వైద్యం మంచినీరు మొదలయిన సౌకర్యాలు కలుగవలెనంటే శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం కొనసాగాలి, లేకపోతే అరాజకత ఏర్పడినట్లే అవుతుంది. ఎర్రపథకాలవు" అని హెచ్చరించారు

రైతుల సాధక బాధకాలను వివరిస్తూ రాశారు ఎం. శేషగిరిరావు శాసన సభ్యుడు శ్రీ జి. వి. రత్నయ్య. శ్రీ ఇండ్లమూడి సుబ్బయ్య సభలో ప్రసంగించారు

తమ్మూరు, పొందూరు మొదలయిన గ్రామాల ప్రజలు కూడా తమ ఇబ్బందులను తెలియచేస్తూ సహాయ సహకారాలను అందించవలెనని శ్రీ రఘురామయ్యకు వినతి పత్రాలను సమర్పించారు.

బయ్యవరం

నిన్నరాత్రి బయ్యవరంలో జరిగిన పెద్ద బహిరంగసభలో కేంద్ర ప్రభుత్వ నౌకరవాణా శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ "ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేదప్రజల ఆరోగ్యానికి పేదల సంక్షేమానికి గురించి అమె అనుదినం తీవ్రంగా ఆలోచిస్తున్నది. దేవ వంశపు మిక్కిలి దయవంతుడుగా పేదలకు ఎరి పేదవాడుగా కాకుండా దూరదృష్టి అమె ప్రధానాశయం" అని పత్కాణించారు.

సభకు వందయాతి సర్పంచ్ శ్రీ దుమ్ము హరిశ్చంద్రరావు అధ్యక్షత వహించారు వందయాతి తిరుపతి కేంద్ర మంత్రికి వినతిపత్రాన్ని సమర్పిస్తూ, "పిలకలతిని మార్కెటు ధరలవల్ల రైతులు నిరాశకలిగిన విషయాలు గురుపుకున్నారు ధరలు స్థిరంగా ఉండేటట్లు చూడాలి. రాకపోకలకు అంతరాయం లేకుండా ఎద్దుబాగుమీద వంతెనను నిర్మించాలి" అని కోరారు

గ్రామ ప్రజల తరపున శ్రీ దుమ్ము వెంకటేశ్వర్లు విజ్ఞప్తి పత్రాన్ని శ్రీ రఘురామయ్యకు సమర్పిస్తూ. గ్రామానికి విద్యుత్ శక్తి ప్రయోజనాలు రావాలా సౌకర్యాలు లేక ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని. అనుకట్టు నిర్మాణాలలో లోపాలను తొలగించి పెరగడానికి రక్షణచేయ వడానికి కృషి చేయవలెనని అభ్యర్థించారు

శ్రీ ఇండ్లమూడి సుబ్బయ్య ప్రసంగిస్తూ దరం స్థిరీకరణకు తోడ్పడు ఎన్నాలు చేయవలెనని, పండిన పండ్లలను గిట్టుబాటు ధరలకై ప్రభుత్వంపై వత్తిడి తేవలెనని కోరారు

అధ్యక్షులవున్న అన్నెక్కతివల్ల నమరామ్యాన్ని కేంద్రం చిన్నచూపు చూస్తున్నదని డాక్టరు ఎం. శేషగిరిరావు అభిప్రాయపడ్డారు.

శ్రీ మూడ్కు వందన సమర్పణంతో సభ జయప్రదంగా ముగిసినది

గుడివాడలో ఉపాధ్యాయుల 'కోర్కెల దినం'

("ఆంధ్రజ్యోతి విలేకరి)

గుడివాడ. డిసెంబర్ 24 — మొన్న ఇక్కడ పలంపు ఓరియంటల్ హైస్కూల్ హాళ్ళపట్టణ శ్రీ వి వెంకటరత్నం అధ్యక్షత వహించిన మహబూబ్ మియాసాహెబ్ ఉపాధ్యాయుల ఇక్కడి సమావేశమై "కోర్కెల దినం" జరిపారు.

ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు విద్యా గ్రాంటును ముదిపిపారిటీలకు కూడా ఇవ్వవలె నని శ్రీ వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పి. అనంతరావు జి. ఎస్ పాపారావు. యు. నాగభూషణం, ఎ వి కృష్ణమూర్తి ఎన్. నాగరింగం, కె విశ్వనాథన్ ప్రభృతులు సభలో ప్రసంగించారు

మునిసిపాలిటీలకు ఇవ్వవలసిన ఎరియర్ గ్రాంట్లను ప్రభుత్వం వెంటనే చెల్లించవలెనని, 1966 ఎప్రిల్ ఒకటవ తేదీ లోపలా పెండింగ్ లో వున్న టీచర్లను రాష్ట్ర సెలక్షన్ కమిటీ కాయవరచవలెనని మొదలయిన కోర్కెల గురించి తీర్మానాలు ఉపాధ్యాయ అంశాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

గుడివాడ మునిసిపాలిటీలో ఇంత వరకు జీతాలు సక్రమంగానే చెల్లిస్తున్నందుకు అభినందనలను తెలిపారు

నూటికి నూరుపాళ్ళు ప్రభుత్వం మునిసిపాలిటీలకు విద్యాగ్రాంటును పంపజూడు చేయవలెనన్న తీర్మానాన్ని అమోదించి ప్రభుత్వానికి, వివిధశాఖల కార్యదర్శులకు పంపారు

శ్రీ విశ్వేశ్వరరావు వందన సమర్పణం చేశారు

తిరుపతి వేంకట కవుల శతజయంతి

గుడివాడ డిసెంబరు 24 — మొన్న ఇక్కడ శ్రీ ఓరుగంటి సుబ్బారావు వసతి భవనంలో పామర్రు భారతి సమితి ఆధ్వర్యాన తిరుపతి వేంకట కవుల శతజయంతి జరిగినది. సభకు శ్రీ కరిడ్లి నరసింహం అధ్యక్షత వహించారు.

తిరుపతి వేంకట కవుల ప్రతిభా విశేషాలు గురించి కవితారీతుల గురించి శ్రీయుతులు పిన్నకోట మారయారావు కాకాని నరసింహారావు తిలకాని లక్ష్మీనారాయణశర్మ, మల్లంపల్లి రామలింగేశ్వరశర్మ, తుమ్మలపల్లి కవి రావు శ్రీమతి సుబ్రహ్మణ్యం కోటంటి దుర్గామణి కొడ్డనరావు, కొడూరి శ్రీరాములు ప్రభృతులు ప్రసంగించారు.

జూదగృహంపై దాడి : 17 మంది అరెస్టు

గుడివాడ డిసెంబరు 24— గుడివాడ ఇన్స్పెక్టరు శ్రీ పి కృష్ణారావు సిబ్బంది శుక్రవారం ఈ నెల 19 వ తేదీ రాత్రి ఇక్కడి కట్టబ్బు పేటలో నిర్వహిస్తున్న ఒక జూదం గృహంపై దాడిజరిపి, 17 మందిని అరెస్టుచేసి 190 రూపాయల నేరుగు పైసలను జూదపు సామగ్రిని స్వాధీనపరచుకున్నారు.

స్థానిక పోలీసు డివ్యూటీ మాజిస్ట్రేటు శ్రీ ఎస్ సుబ్బారాయుడు నిన్నటి కేసు కింద వీరి దాడి జరిగింది

విద్యార్థులకు గుంటూరులో తెలుగు కవిత్వంలో పోటీలు

గుంటూరు డిసెంబరు 24— ఇక్కడి అరండల్ పేటలోని డాక్టరు కొలదండి వెంకట కృష్ణమూర్తి విజ్ఞానకళాశాలలో ఎల్లుండి నెల 18 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు తెలుగు కవిత్వంలో పోటీలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీ ఎలూరిపాటి అనంతరామయ్య తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమికశాలల విద్యార్థులలో తెలుగులో కవితా రచనను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

అధ్యర్థులు గంటన్నర వ్యవధిలో. ఇచ్చిన విషయాన్ని "పరమణ భావాన్నుదాలలో వ్రాయవలసి వున్నది.

ఉచిత వసతిని. విద్యార్థులకు ప్రత్యేక వసతిని కల్పించారు 28 వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు బహుమతి ప్రదానసభ జరుగుతుంది అధ్యక్షులు రమ కొలేటి సత్యనారాయణ ప్రిన్సిపాల్ ధృవపత్రాలను ఎంపికవారికి వున్నారని. పరిశీలనలను పంపి నెల 14 వ తేదీకల్లా అందేట్టు పంపవలెను.

వేతన నిర్ణయం జరగని టీచర్లు

కొద్ది సంఖ్యలో వున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి విలేకరి)

రేపల్లె. డిసెంబరు 24—

అన్వర్ ప్రయివేటు పాఠశాలలలో పనిచేస్తున్న కొందరు ప్రి ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్, కార్పెంటరీ, అగ్రికల్చర్, అదిగాక ఉపాధ్యాయుల వేతనాలు 1961 నుండి నేటికి నిర్ణయం జరగలేదని. నిర్ణయమైన పీరింగ్ సూచించిన మ్యూనిక్ ఉపాధ్యాయుల వేతనాలు ఎయిడెడ్ స్కూల్సుకు వర్తింపజేయడం లేదని ఉత్తర్వుల ప్రకారం ముదిపి పారిటీ వందయాతి సమితులు 1961 నవంబరు ఒకటవ తేదీ నుండి ఇప్పటికీ లేదు. కొద్ది సంఖ్యలోగల వీరి వేతనాల గురించి ప్రభుత్వం తక్షణమే తగ్యలను గైకొనవలెనని గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ వి. రామకోటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఇటీవల రిపైజాడు స్కేల్స్‌లో వీరి ప్రస్తావన లేదని బహు స్వల్ప సంఖ్యలోగల వీరి సమస్యను విస్మరించ కూడదని ఆయన పేర్కొన్నారు

పి. వి. ఐ. టి ఆంధ్రా ఎయిడెడ్ స్కూల్సు వారికికూడా 1 11 61 నుండి వర్తించేటట్లుగా రు. 80 స్కేల్సు విస్తరించి ఇవ్వవలెనని. ఇటీవలి రిపైజాడు స్కేలును విరంచరికి వర్తింప చేయవలెనని శ్రీ రామకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు

సాగులాయకీ భూములుగా చౌడు నేలల మార్పు పథకం

ప్రత్తిపాడు సమితిలో అమలు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి

గుంటూరు డిసెంబరు 24— తమకు భూములను సాగుయోగ్యమైన పంట భూములుగా మార్చే పథకాన్ని అమలుజరపడానికి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు వందయాతి సమితిని ఎన్నుకోవలెనని.

ఈ పథకం కింద వాగాన్నవసాగారి అయకట్టుల గ్రామాలలో రైతులకు సగం ఖర్చుపై మూడువందల ఉన్నుల తిన్నుమను సరఫరా చేస్తారు

తమకు భూములను సాగు లాయకీ అయిన పంట భూములుగా మార్చడానికి దీనిని ఉపయోగిస్తారు.

తొలదొలత వంద ఎకరాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కలూరి నాగేశ్వరరావు వి. డి. ఓ శ్రీ శ్రీ కృష్ణమూర్తి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ ఐ. వెంకటేశ్వరరావు సాగర్ అయకట్టుగల గ్రామాలను సందర్శించి రైతులకు ఈ పథకాన్ని అమలుజరపడానికి సుముఖులుగా చేస్తున్నారు.

నందిగామ తాలూకాలో ఏజంట్లు లేని కొనుగోలు కేంద్రాలు

ధాన్యం విడుదలకాక రైతుల ఇక్కట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ. డిసెంబరు 24 — కృష్ణా జిల్లా నందిగామ తాలూకాలోని మాలు అమిండ్లపాడు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెట్టారు కాని నేటివరకు ఏజంట్లను మాత్రం నియమించలేదు.

ఈ రెండు కొనుగోలు ప్రాంతాలలోనే మాగాణిలకూడా ఎక్కువ.

కుప్పలుపోగు రాత్రిళ్ళు ధాన్యానికి కాపలాలు కాస్తున్నారు.

ఎవరు ధాన్యాన్ని కొనకపోవడంవలన ఎక్కువశాతం కుప్పలుకూడా మార్చడంలేదు.

అనావృష్టివల్ల ఎండలన్నీ దెబ్బతినిపోవడంతో ధాన్యాన్ని దోచుకోవడంకూడా జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

కొన్ని కొనుగోలు కేంద్రాలవద్ద నిర్ణయించిన రేట్లు ప్రకారం ఏజంటు కొనడంలేదని. 77 కిలోలవరకు కాటా వేసుకుంటున్నారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు

అనిశ్చితపాడు మాట్లుసుంచి వక్రమైన రవాణా సౌకర్యం లేదు గవర్నమెంటువారు మూడు ఫైసలకు మాత్రమే ఇస్తామంటున్నారు. పై కేంద్రాలనుంచి రోడ్డు మీదకు ధాన్యం రావడానికి కనీసం రూపాయన్నరం ఖర్చు అవుతుంది అందువలన ఎవరు ఏజెంట్లు రావడంలేదని బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం. వి. నరసింహారావు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా సప్లయి ఆఫీసరు కూడా ఈ ప్రాంతాన్ని చూశారు.

తాము ఏమి చేయలేని స్థితిలో వున్నామని డి. డి. ఓ. అంటున్నారు.

ప్రభుత్వం వారు వస్త్రాలు ఇచ్చి అయినా కొనుగోలు కేంద్రాలలో ఏజంట్లను నియమించి రైతులకాన్ని ఇబ్బందుల నుంచి కాపాడవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

విజయవాడలో క్రిస్టమస్

విజయవాడ. డిసెంబరు 24 — క్రిస్టమస్ సందర్భంగా 25 వ తేదీ రాత్రి పొయ్యిద్ది గంటలనుంచి ఇక్కడి దాదాపు పేటలో ఆంధ్ర క్రైస్తవ దేవమాత సమాజంవారు జరిపే మేళకలలో శ్రీ జె. వై. ప్రేమయ్య కీర్తనలు సందేశం గురించి ఉన్నవిస్తారు. భారతీయ జాతీయమిలిటరి "చిరకాలం మిగిలిపోతే" నాటకము. తెలుగు విద్యుత్వ అన్నదాన "క్రీస్తు జననం" నాటకము ప్రదర్శిస్తారు.

విజయవాడ ఇంటర్నేషనల్ కల్చరల్ క్లబ్‌లో ప్రసంగిస్తున్న విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎమ్. వి. రాజగోపాల్

హరిజనవాడలలో కుటీర పరిశ్రమలు

స్థాపనకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు చనుబండసభలో మంత్రి కాకాని వెల్లడి

నిన్నన్న పేట డిసెంబరు 24

హరిజనవాడలలో పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, తదితర కుటీర పరిశ్రమలను స్థాపించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కృష్ణాజిల్లా చనుబండ సభలో మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం వెల్లడించారు.

తిరువూరు తాలూకా నిన్నన్నపేట సమితికి చెందిన చనుబండ గ్రామంలో నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంపర్క శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం హరిజన, గిరిజన కాలనీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

ఈ కాలనీలో 24 గృహాలను 16 మంది హరిజనులు ఎడమంది ఎరుకలు తదితర గిరిజనులకు ప్రభుత్వం పథకం ప్రకారం నిర్మించవస్తారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ గద్దం సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తమ ఉపన్యాసంలో ప్రభుత్వం వారు హరిజనులకు, గిరిజనులకు గాంధిజీ ఆశయాల ననుసరించి ఆర్థికం కల్పించడానికి కృషి చేస్తున్నదని. వెనుకబడిన తరగతుల వారికి ఉద్యోగ వసతి కల్పించడానికి రిజర్వేషన్ పద్ధతిని అమలుపరుస్తున్నదని వివరించారు

శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు సభకు ప్రారంభించారు

తిరువూరు భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ పేట బాపయ్య. హరిజన సేవక సంఘం కార్యదర్శి శ్రీ మందుకుంట్ల వెంకటప్పయ్య సభలో ప్రసంగించారు.

శాసనసభ్యులు శ్రీ కోట రామయ్య సభలో పాల్గొన్నారు

స్థానిక కాంగ్రెసు కార్యకర్త శ్రీమాచర్ల గోపాలం కాలనీ తరపున ప్రజల తరపున మంత్రికి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

కొప్పూరులో గ్రంథావిష్కరణ

తాళ్ళపూడి, డిసెంబరు 24 — ఇటీవల కొప్పూరులో ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం సారస్వత సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ తాడేపల్లి యోగి రామమన్నారాయణుడు రచించిన "ప్రసన్న భారతం" గ్రంథాన్ని శ్రీ చిదానంద భారతి స్వామి ఆవిష్కరించారు.

ఎ. జి. వి. పీఠం ప్రిన్సిపాల్ శ్రీ కె.వి. ఎల్. ఎన్. అప్పారావు శ్రీ సుబ్బారాయుడు దివి వరప్రసాదం చేశారు. శ్రీ పేదాంతి కవి శ్రీ సుబ్బారాయుడు ప్రసన్న భారతాన్ని ప్రశంసించారు.

సభలో శ్రీయుతులు కె. సుబ్బారాయుడు. కె శ్రీరామమూర్తిశాస్త్రి. మాగంగాడ శ్రీరాములు రావూరి వెంకటేశ్వర్లు. శతావధాని విశ్వనాథశర్మ. కె. వి. సుబ్రహ్మణ్య దీక్షితులు, కె. సత్యనారాయణశర్మ. వి. నూరి, సత్యనారశర్మ. వి. పార్థసారథి. ఎ. వి. బోమాదాయ్యలు. కె. వి. ఆర్ శాస్త్రి, ఎన్. శోభనాద్రి ఆదాయ్యలు ప్రసంగించారు.

గ్రంథకర్తను ప్రశంసిస్తూ శ్రీ వి. వి. నారాయణ పద్యాలను చదివారు.

శ్రీరామమన్నారాయణుడు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలను తెలియచేస్తూ, తమ గ్రంథంలోని కొన్ని పద్యాలను వివరించారు.

రామచంద్రపురంలో అంబేద్కరు వర్ధంతి

కాకినాడ, డిసెంబరు 24 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో ఇటీవల డాక్టరు బి. ఆర్. అంబేద్కరు 14 వ వర్ధంతి సభ జరిగినది. శ్రీ జ్ఞానానందకవి వర్ధంతి ప్రారంభించారు.

సభకు రాయవరం పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ వటికూటి పటాభిరామన్న అధ్యక్షత వహించారు. డాక్టరు అంబేద్కరు కృషిపట్ల దీక్షతో ఉన్నత స్థితికివచ్చి కూడా పేర్కొన్నారు.

సర్వశ్రీ జె. మోహనరావు, పి. ఎల్. సుబ్రహ్మణ్యం, ఎం పీరయ్య. ఆర్. నరసింహం ప్రభృతులు డాక్టరు అంబేద్కరు మహదాశయాల గురించి మాట్లాడారు.

శ్రీ దంపంగి అప్పారావు వందన సమర్పణంతో సభ ముగిసినది.

పోలీసువారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ

కల్పించే పథకం పరిశీలనలో వుందని విశాఖలో హోం మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విశాఖపట్నం డిసెంబరు 24 — పోలీసువారు తమ విధులను నిర్వర్తించే సందర్భంగా ఎదైనా ఉపద్రవం జరిగితే వారి కుటుంబాలకు రక్షణ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని హోం మంత్రి శ్రీ జంగం వెంగళరావు విశాఖ వద్దలో చెప్పారు.

విశాఖపట్నం జిల్లా పోలీసు క్లబ్‌వారు ఆయనకు చేసిన సన్మానం సందర్భంగా ప్రసంగిస్తూ. పాంకోలాల నాటి పోలీసు వ్యవస్థకు నేటి పోలీసు వ్యవస్థకు చాలా తేడా వుందని అన్నారు. ఇటీవల విశాఖలో పోలీసులు వ్యభిచార్యాహంపై దాడి జరపగా అరెస్ట్ జరిపినట్లు వారిని కొడిచిన సంఘటనను ఆయన ప్రస్తావించి, అప్పుడు మరణించిన పోలీసువారి భార్యా బిడ్డలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని సూచించారు

పోలీసువారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కలుగజేసే పథకం పరిశీలనలో వుందని రెండు మూడు మాసాలలో దానికి ఒక స్వరూపం ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు రాష్ట్రంలో సుమారు 40 వేల మంది పోలీసులు. 6,500 మంది హెడ్ కానిస్టేబుల్స్ సబ్ ఇన్స్పెక్టర్లు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు వున్నారని. వారి కుటుంబాలకు ఆర్థిక సంరక్షణ కలుగజేసే పథకం అమలులో కివస్తే,వారు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో తమ విధులను నిర్వర్తించగలరని ఆయన అన్నారు.

తాను కంటుస్టాపన చేసిన అక్రమాలపై లేదు. విశాఖపట్నంలో అందమైన పోలీసు క్లబ్‌ను నిర్మించడగలిగినందుకు విశాఖ పోలీసువారి కృషిని ఆయన అభినందించారు.

సన్మాన సభకు అధ్యక్షత వహించిన ఏపి రీవ్ మంత్రి శ్రీ అప్పలనాయుడు మాట్లాడుతూ శ్రీ వెంగళరావు హోం మంత్రి పదవీ బాధ్యతలను స్వీకరించిన తరువాత, రాష్ట్రంలో సత్వరలైట్ అరాజక చర్యలను అణచి, శాంతిభద్రతలను కాపాడగలిగారని, ఆంధ్రప్రదేశ్‌ను యీ విషయంలో మార్గదర్శకంగా తీసుకోవాలని ఆయన అన్నారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. ఏ. రమణ సభలో ప్రసంగిస్తూ, విశాఖపట్టణం హైదరాబాదీకన్న వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అందుచేత రాష్ట్ర ప్రభుత్వం విశాఖకు ఇతోధిక సహాయం చేయాలని కోరారు.

ఎడ్యుకేషన్ డి. ఐ. జి. శ్రీ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ. హోం మంత్రి పోలీసువారి యోగక్షేమంకోసం చాలా శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రశంసించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కృష్ణయ్య సంస్థ సమర్పణ గావిస్తూ. మహాధారణ యుద్ధంలో శ్రీ కృష్ణుని పాత్రను శ్రీ వెంగళరావు నిర్వర్తిస్తున్నారని, ఆయన నిజంగా కర్మవీరుడని కొనియాడారు.

సత్యవేడులో స్టేట్ బ్యాంకి శాఖకు ప్రారంభోత్సవం

కాళహస్తి. డిసెంబరు 24— చిత్తూరు జిల్లా సత్యవేడులో స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా సబ్ ఆఫీసుకు మొన్న జిల్లా కలెక్టరు శ్రీ బి. వి. రామారావు ప్రారంభోత్సవం చేశారు.

కాళహస్తి స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ ఎన్. కృష్ణన్ స్వాగతం పలికారు.

శ్రీ పి. ఆర్ కృష్ణన్ వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసినది.

ఆంధ్రజ్యోతి

ఆకాశవాణి

శనివారం డిసెంబర్ 26

విజయవాడ

357.1 మీ (940 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6.10 భక్తిరంజని దేవీస్తుతి, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి. 6.50 పాలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతకీర్తన, 7.30 పాలవెల్లి, 8.00 హిందీలో వార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 జానపద వాద్యాలు మ॥11.45 చిత్రతరంగిణి. 12.00 ఉన్నతపాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 హైదరాబాదువార్తలు. 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 ఎనిమిదినంటలు. 1.50 తెలుగులో వార్తలు, 2.01 వాసాకృష్ణమూర్తివీణ,సా॥5.30జానపదాద్యాలు 6.55 వాణిజ్యప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వ్యవసాయసంగీతం 6.25వ్యవసాయదారుల వార్తాప్రసారం, 6.30 కల్పలత, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటకీమలు, 7.45 యువవాణి. 8.45 హిందీలో వార్తలు. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 నాటిక, 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం 11.00 ఆంగ్లంలో వార్తలు11.05జాతీయగీతం,ప్రసారసమాప్తి

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 జయభేరి, 7.45 వచనకీర్తనం. 8.00 హిందీలోవార్తలు. 8.30 విజయవాడవలె, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 ఎయిచిన్. 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రగీతము, 1.50 తెలుగులో వార్తలు, 2.00 బాలావరణ మాధవన, చిత్రగీతము. 2.30 బాలానందం, సా॥ 5.55 ప్రసారవిశేషాలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ఉర్దూలో వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామ సీమలు 7.00 తెలుగులోవార్తలు 7.15వ్యవసాయం 7.30 ఎం. ఇందిర. 8.00 లలితసంగీతం 8.15రేడియోస్కూల్సీరీస్, 8.30 ప్రసంగం. 8.45 చిత్రగీతం 9.00 వార్తలు, 9.15 నేను పాత్రికాను నాటిక. 9.30 సంగీత కార్యక్రమం. 11.00వార్తలు.11.05 జాతీయ వరణమాధవన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లములో వార్తలు, 6.45 భక్తి సంగీత్. 2.00 చిత్రనటే సే, రా॥ 7.00 యువరాణి. 8.00 చిత్రనటే సే. 9.00 చిత్రనటే సే, 9.15 ఉర్దూలోవార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జాతీయమన ప్రసారసమాప్తి

మద్రాసు—ఎ

416.7 మీ (7.20 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 వేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతమృతం 7.30 హెచ్ రామతుంగదాస్త్రివేణువు 8.45 చిత్రగానం,9.15వాద్యసంగీతం1.30మధుర గీతం 10.55 ఆంగ్లంలో వార్తలు 11.55 మానిల శెయిదిగళ్, 12.00 గాత్రం 12.30 వయోలిన్., 1.30 చిత్రగానం, సా॥4.10మిత్తుక్కునియల్ 5.00 వయోలిన్ 5.30 సంగీతపాఠం, 6.05 మానిల శెయిదిగళ్, 6.15 కార్యక్రమ వివరణ, 6.30 సంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు,8.00సంక్షిప్త వార్తలు 9.00ఆంగ్లంలో వార్తలు9.15సంచికార్యక్రమం 9.30 సంగీత కార్యక్రమం, 11.00 జాతీయమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమృతం,7.30 మద్రాసు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 6.30 రవమయి, 7.00 తెలుగులోవార్తలు, 8.15 న్యూసరీస్, 8.25 సామాలై. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 పోస్టబిలిత్, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 జాతీయవరణమాధవన, జనగణమన ప్రసారసమాప్తి.

విపణి వీధి

టులియన్ మార్కెట్

విజయవాడ. డిసెంబర్ 24—

పండి 1 కిలోగ్రాము	545.00
10 గ్రాములు	5.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	750.00
పాలకొల్లులో	600.00
అమలాపురంలో	550.00

(ధాన్యం కొత్తవి)

అక్కుపట్ల 100 కి. గ్రా.	51.33
వెంకట్లు	—

బియ్యం

అక్కుపట్ల (పాతవి) 100 కి. గ్రా	96.00
వెంకట్లు (పాతవి)	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు (కొత్తవి)	140.00
పెసలు (కొత్తవి)	113.00
శనగలు (దేశవాళి)	108.00
పేరుశనగకాయలు	—
పేరుశనగ పప్పు	—
పేరుశనగ నూనె	450.00

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు. డిసెంబర్ 24—

పేరుశనగపప్పు	168.00
పేరుశనగ నూనె	410.00
పేరుశనగ పిండి	42.00
ఆముదం నూనె	370.00

కమిషన్ నియమించాలని రాష్ట్రానికి ఒరిస్సా నాయకుల విజ్ఞప్తి

భువనేశ్వర్, డిసెంబర్ 24— బీడీ ఆకుల కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెమిషన్ వ్యవహారంపై దర్యాప్తు జరపడానికి ఒక కమిషన్‌ను నియమించవలసిందని ఒరిస్సాలోని అధికార పక్షీయ పార్టీల నాయకులు నిన్న ప్రభుత్వానికి సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

ఈ

100 చిత్రాలలో నటించిన స్టంట్ హీరో ఉదయకుమార్ తండ్రిగా కొడుకుగా నటించిన జాంగో టైపు చిత్రం!

విజయనిర్మలా డిక్టేట్

2 వ వారం

పుతాకీ రంగడు

విజయలక్ష్మీ రిలీజ్
JAYALAKSHMI

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
క్రిస్మస్ కానుక!

తేతమనసులు దర్శకులు
కృష్ణన్ పంజు
దర్శకత్వంలో తయారైన మరో
ఉత్తమ చిత్రం
శరవణా చిత్ర సమర్పించు ముత్తుకుమరన్ నిర్మాత

ఎవరి పాపాయి

నిర్మాత: పి. రాణీ పూర్ణచంద్రరావు B.A.
సంగీతం: యం.యస్. విశ్వనాథం - గోపాలం
విజయవాడ - లక్ష్మి
గుంటూరు - విజయ
రాజమండ్రి - మినర్వా
భీమవరం - గోవర్ధన
ప్రసాద్ రిలీజ్

యం.జి.ఆర్
బి. సరోజాదేవి
జానకి. నంబియార్
నెల్లూరు కాంతారావు
యం.ఆర్. రాధా
చేబ్రోలు షకీలా

NAVRANG



రెమ్కో రేడియోలు
సులభంగా లభించుచున్నవి

అత్యాధునిక నిర్మాణ సాంకేతిక విధానములవల్లనే రెమ్కో రేడియోలు ఇప్పుడు సులభంగా లభించుచున్నవి. మీరు ఇంకే మాత్రమును వేచియుండి నిరాశ పాలావలసిన అవసరం లేదు. సర్వదా విశ్వసనీయ ప్రసిద్ధియైన రెమ్కో రేడియోలు ఇంతకు ముందుకంటె ఇప్పుడు సర్వోత్తమమైనవి. డిజైన్‌లో నవీనత మరియు పర్యావరణ విడిభాగములు దీర్ఘకాలం మన్నేటట్లు చేయును. రెమ్కో రేడియోలందలి ధ్వని ప్రత్యేకత ఒక సంవత్సరం వాడిన తరువాత సహితం ఇప్పుడున్నంత ఉత్తమంగా నుండును.
మీ సమీప రెమ్కో వ్యాపారస్థుని వద్ద ప్రదర్శన కొరకు వేచి ఉండగలరు.

Remco for Reliability

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు : మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
'హరి నివాస్', 36, కన్నింగ్‌హాం రోడ్, బెంగుళూరు-1B ఫోన్ : 28175, 28176
బ్రాంచీలు : అరుణ్ చాంబర్స్, టార్డియో మెయిన్ రోడ్, బొంబాయి-34. ఫోన్ : 374170
3E/1, ఝుంతేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ-55. ఫోన్ : 564345

ఆంధ్రప్రదేశ్ కు డీలర్లు :

అర్మూరు - మోడరన్ రేడియో హౌస్, గాంధీ రోడ్. * భీమవరం - భార్గవీ ఎలక్ట్రికల్స్ * చిత్తూరు - ఆంధ్ర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, కడప - పి కె ఎలక్ట్రికల్స్. * ధర్మవరం - ఫిడియానా ఎలక్ట్రికల్స్, పోస్టు రోడ్ * ఏలూరు - వెరైటీ హౌస్. * గుడివాడ - వెంకటేశ్వర రేడియో హౌస్ గుంటూరు - అమరా సప్లయర్స్, రేపల్లె: మోహన్ రేడియో సెంటర్, వట్టం బజారు: అమీన్ ట్రేడర్స్-చీరాల. * హైదరాబాద్ - కృష్ణా ఎంటర్ ప్రైజెస్, కాకినాడ - వెంకటేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, సైదన్ రోడ్. * కామారెడ్డి - మదన్‌లాల్ అండ్ సన్స్. * కనిగిరి - మురళీ ఏజెన్సీస్, కొత్తపేట - కొత్తపేట్ అండ్ కం., ఆనరీ రోడ్. * కర్నూలు - రాజాజీ ఏజెన్సీస్, 13, శ్రీ వెంకటాచలపతి మేడ్ బజారు. * మచిలీపట్నం - [illegible] ఎలక్ట్రికల్ అండ్ ఆనరీ స్టోర్స్. * మదనపల్లి - పిడా రేడియో హౌస్, అలెక్యా రోడ్. * మహబూబ్‌నగర్ - మజాజా ఏజెన్సీస్, [illegible] రోడ్ * మాచర్ల - మేటి - న్యూ ఎలక్ట్రికల్స్. * మెదక్ - మహేష్ రేడియో హౌస్. * సంద్యాల - శ్రీనివాస రేడియో సేల్స్ అండ్ * నెల్లూరు - రేడియో కార్నర్. * రాజమండ్రి - రామకృష్ణ రేడియో అండ్ ఇలెక్ట్రికల్ కార్పొరేషన్, పోస్టుగేటు. * రాయదుర్గ - రేడియో హౌస్, 8/192 మెయిన్ బజారు. * సికింద్రాబాద్ - ఆయు సైకిలు మార్టు. * తాడేపల్లిగూడెం - నవయుగ ట్రేడర్స్, విజయ [illegible] * తణుకు - వెంకటేశ్వర రేడియో హౌస్. * తిరుపతి - సైలెక్ రేడియో హౌస్, 230, నేతాజీ రోడ్. * విజయనగరం - ఎలక్ట్రాన్స్ అమలాపురం స్టోర్స్. * విజయవాడ - జె. కె. ఎలక్ట్రాన్స్, బ్రాడ్వే రోడ్; అపోలియోటెడ్ కమర్షియల్ కార్పొరేషన్, గాంధీనగర్. [illegible]ణం - సైకిల్ యూనివర్సల్ స్టోర్స్, మెయిన్ రోడ్. * వరంగల్ - పీటీ ఎలక్ట్రాన్స్.

బహూన్ల ఆపరేషన్

జోకర్ హృదయం చాలా విశాలమైనదనీ- నర్కస్‌లోని ఇతర బహూన్లు నిరూపిస్తారు.
జోకర్ రాజు హృదయం- ఇతర జోకర్లు ఆపరేషన్ చేస్తారు. అతని హృదయం జోకర్లలో ఒకరినుండి మరొకరి చేతులలోకి మారే కొద్దీ అది పెద్దదౌతుంది. ఇలా పెద్దదైన హృదయం నేలపడి ముక్కలై పోతుంది. ఆ హృదయం శకలాల నుండి జోకర్ రాజు జీవిత స్వరూపం తీసుకొంటుంది

సెక్స్ అంటే...

తెలిసీ తెలియని వయస్సులో తెలిసీ తెలియని ప్రేమలో అకస్మాత్తుగా తడిసిన దుస్తులలో యువతిని చూసినపుడు కుర్రవాడిలో కలిగే భావాలు ఎలా వుంటాయి ?

జోకర్‌గా పనిచేస్తున్న రాజ్‌కపూర్ తానే సవి యిచ్చిన జోకర్ బొమ్మని రష్యన్ యువతి ముద్దు పెట్టుకున్నప్పుడు బ్రహ్మచారి జోకర్‌లో కలిగే భావాలు ఏమిటి ?

తనతోపాటు ఫుట్‌పాత్ నర్కస్‌లో పనిచేస్తున్న మినూ మాస్టర్ ఒక ఫీట్‌లో మినూ మాస్టర్ యువతి అని తెలిసినపుడు రాజ్ కపూర్‌లో ఎలాటి భావాలు కలిగాయి ? ఆమె తన చంచల స్వభావాన్ని చూపినపుడు అతనిలో చెలరేగిన కల్లోలం ఎలా వుంటుంది ?

పాట పాడే జోకర్

ఏ భాయ్ జరా దేఖ్ కే చలో
ఆగే హీ నహీం పీచేభీ
దాయేంహీ నహీం బాయేంభీ
ఊపర్ హీ నహీం నీచేభీ

[తమ్ముడూ కొంచెం చూసి నడుచు! అన్ని వైపులా చూసి నడువు ! నువ్వు వచ్చిన ఈ చోటు ఇల్లు కాదు. వీధి కాదు, దారి కాదు, ఊరు కాదు.]

"ఈ ప్రపంచమంతా సగం నిజం: సగం అబద్ధం. మిత్రులారా కళ్ళ అద్దాలు తీసి చూడండి. నా గురించి నవ్వుకొని, ప్రపంచాన్ని నవ్వించాను. హిందూ, ముస్లిం, తూర్పు, పడమర తేడాలేదు. నవ్వడం, నవ్వించటమే నా మతం. ఎటు చూసినా కోలాహలం. కాని, నేను మాత్రం ఏకాకిని, ఒంటరి వాణ్ణి."

సంయుక్త 3 వ వారం

రాజ్ కపూర్ సమర్పించు

మేరా నామ్ జోకర్

ఈ దిగువ కేంద్రాల్లో చూడండి !

విజయవాడ : శేష్‌మహల్
గుంటూరు : నాజ్ అప్సర
పైడాగ్ : మనోరమ
రాజమండ్రి : స్వామి

ఆటల సమయముల మార్పును గమనించండి !

దర్శక, నిర్మాత :
రాజ్ కపూర్

సంగీతం :
శంకర్ జైకిషన్

నవయుగ విడుదల.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.